

దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

Circulated Telangana & Andhra Pradesh States


## త్వరలోనే జన్మభూమి-2 ప్రారంభం

**అమరావతి, ఆగష్టు 8 (వార్తాప్రభ) :** టీడీపీ పొలిట్ బ్యూరో సమావేశం ముగిసింది. ఈ సమావేశంలో త్వరలోనే జన్మభూమి-2 కార్యక్రమాన్ని ప్రారంభించాలని నిర్ణయించారు నైపుణ్య గణన దేశంలోనే తొలిసారిగా చేపట్టడంతో పాటు త్వరలోనే పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టాలని నిర్ణయించారు. అలాగే పేదరిక నిర్మూలనపై విస్తృత చర్చ నిర్వహించారు. త్వరలోనే మొదటి దశ నామినేటెడ్ పదవుల భర్తీకి నిర్ణయం. నామినేటెడ్ పోస్టులు దశలవారీగా ఇవ్వాలని సీఎం చంద్రబాబు నాయుడు నిర్ణయం తీసుకున్నారు.


సంపుటి : 23 | సంచిక : 142 | ది.9-8-2024 | విజయవాడ | శుక్రవారం | పేజీలు : 8 | వెల : రూ.1/-


# రుషికొండపై భవనాలకు రూ.420 కోట్ల దుర్వినియోగం



**అమరావతి,ఆగష్టు 8 (వార్తాప్రభ) :** పర్యావరణ అనుమతులు లేకుండా రుషికొండపై భవనాలు నిర్మించారంటూ జూన్ 23న ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా బాధ్యులపై కేసు నమోదు చేసేలా మంగళగిరి గ్రామీణ పోలీసులను ఆదేశించాలని కోరుతూ హైకోర్టులో వ్యాజ్యం దాఖలైంది.

● హైకోర్టులో వ్యాజ్యం.. విచారణ 21కి వాయిదా

అప్పటి ముఖ్యమంత్రి జగన్, అప్పటి సీఎస్ జవహర్ రెడ్డి, మరికొందరు అధికార దుర్వినియోగానికి పాల్పడి రూ.420 కోట్ల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారంటూ సమాచార హక్కు సంఘం జాతీయ అధ్యక్షుడు టి. గంగాధర్ ఈ వ్యాజ్యాన్ని దాఖలు చేశారు. జగన్మోహన్రెడ్డి, అప్పటి సీఎస్ జవహర్రెడ్డి, అప్పటి మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రోజా, జోగి రమేష్, బుగ్గన రాజేంద్రనాథ్రెడ్డి, అంబటి రాంబాబు, ఇతర మంత్రులు, అధికారులు నేరపూరిత విశ్వాస ఘాతుకానికి పాల్పడ్డారని పేర్కొన్నారు. వీరిపై కేసు నమోదు చేయాలని పోలీసులకు ఫిర్యాదు చేసినా ఇప్పటివరకు చర్యలు లేవని వివరించారు. కేసు నమోదు చేయాలని గుంటూరు ఎస్పీకి సైతం విన్నపమిచ్చామన్నారు. ఈ అంశాలను పరిగణనలోకి తీసుకొని కేసు నమోదు చేసేలా పోలీసులను ఆదేశించాలని కోరారు. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బీవీఎల్ఎన్ చక్రవర్తి ముందుకు బుధవారం ఈ వ్యాజ్యం విచారణకు వచ్చింది. తదుపరి విచారణ ఈనెల 21కి వాయిదా పడింది.

# హీరోలు స్మగ్లింగ్ చేసే పాత్రలు చేస్తున్నారు.. పవన్ కల్యాణ్ ఆసక్తికర వ్యాఖ్యలు!

**అమరావతి, ఆగష్టు 8 (వార్తాప్రభ) :** కర్ణాటక వెళ్లిన ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్ తాజాగా సినిమాల్లో హీరోలు చేస్తున్న పాత్రలపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 40 ఏళ్ల క్రితం హీరో అనేవాడు అడవులను కాపాడే వాడని, కానీ ఇప్పుడు ఆ అడవుల్లోని చెట్లను నరికి స్మగ్లింగ్ చేస్తున్నాడని వ్యాఖ్యానించారు. మారిన కల్చర్ ఆందోళన కలిగిస్తోందని పేర్కొన్నారు. సినిమా రంగానికి చెందిన వాడిగా ఇలాంటి చిత్రాల్లో నటించడానికి తాను చాలా ఇబ్బంది పడతానని పవన్ తెలిపారు. కాగా, గురువారం కర్ణాటక వెళ్లిన పవన్



... ఆ రాష్ట్ర సీఎం సిద్ధరామయ్యతో భేటీ అయిన విషయం తెలిసిందే. వన్యప్రాణి, అటవీ సంరక్షణ అంశాలపై ఆయనతో పవన్ చర్చించారు. ప్రధానంగా ఎర్రచందనం అక్రమ రవాణా నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించినట్లు సమాచారం. అలాగే ఏనుగుల గుంపు రైతుల పొలాలను ధ్వంసం చేస్తున్న అంశం వారి మధ్య చర్చకు వచ్చినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే కర్ణాటక నుంచి 6 కుంకీ ఏనుగులను ఏపీకి ఇవ్వాలని పవన్ కల్యాణ్ కోరారు.

# అల్ట్రాటెక్ సిమెంట్ ఫ్యాక్టరీ ప్రమాదంలో మరో మరణం




**జగ్గయ్యపేట,ఆగష్టు 8 (వార్తాప్రభ) :** మండలం బూదవాడ గ్రామంలోని అల్ట్రాటెక్ సిమెంట్ ఫ్యాక్టరీలో గత నెలలో యాజమాన్యం నిర్లక్ష్యంతో బాయిలర్ పేలి జరిగిన ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న కార్మికుడు గుగులోత్ గోపీ నాయక్ మృతి చెందారు. దీంతో మృతి చెందిన వారి సంఖ్య ఐదుకు చేరుకుంది. ప్రమాద సమయంలో మొత్తం తొమ్మిది మంది క్షతగాత్రులు ఉన్నట్లు వారిలో ఏడుగురు తెలుగు వారు కాగా మరో ఇద్దరు ఒరిస్సా వాసులు ఉన్నట్లు తెలుస్తుంది. మృతి చెందిన ఐదుగురికి ఒక్కొక్కరికి 50 లక్షల చొప్పున గాయపడిన నలుగురికి 25 లక్షల చొప్పున కంపెనీ యాజమాన్యం నష్టపరిహారం అందించినట్లు తెలుస్తోంది. అయితే


● కంపెనీ యాజమాన్యంపై చర్యలు ఎక్కడ?

డబ్బులు కుటుంబంలో మనిషి లేని లోటును తీర్చలేవని ప్రమాదం జరిగే నాటికి పది రోజులు ముందు నుండే బాయిలర్ లో సాంకేతిక సమస్యలు ఉన్నాయని తెలియజేసినా యాజమాన్యం పట్టించుకోకపోవడం. ఇన్స్పెక్టర్ ఆఫ్ బాయిలర్ తన విధులలో అలసత్వం కారణంగా ఐదు కుటుంబాలలో 25 నుండి 35 సంవత్సరాల యువకులు ప్రాణాలు కోల్పోయారని. ముక్కు పచ్చలారని పసిపిల్లలు తమ తండ్రులు ఏమైపోయారో తెలియక నాన్న ఎక్కడ, ఎప్పుడు వస్తారు అని అడుగుతుంటే సమాధానం చెప్పలేక కుటుంబ సభ్యులు, చూపరులు కంటతడి పెడుతున్నారు. స్వల్ప ప్రమాదం కావడంవల్ల ఫ్యాక్టరీ వరకే పరిమితమైందని భారీ ప్రమాదం అయితే బుదవాడ గ్రామంలో సగం గ్రామం క్షతగాత్రులు అయ్యేవారని స్థానికులు తెలియజేస్తున్నారు. ఫ్యాక్టరీ వల్ల తమ గ్రామానికి ఇంత ప్రమాదం పొంచి ఉన్నా ఫ్యాక్టరీ వైద్యశాలలో ఫీజులు వసూలు చేస్తున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. కాగా ప్రభుత్వం నుండి ఇంతవరకు ఎలాంటి పరిహారం ఏర్పాటు జరుగలేదని. అధికారపక్షంలోని ముఖ్యమంత్రి గాని, ఉపముఖ్యమంత్రి గాని , కనీసం మంత్రులైనా ఘటనా స్థలానికి రాలేదని.జరిగిన ప్రమాదంలోని తప్పిదాలపై కూడా ప్రభుత్వం ఏవిధమైన చర్యలు తీసుకున్నది లేదన్న విమర్శలు విన్పిస్తున్నాయి. ఇంత ఘోర ప్రమాదం జరిగినా కేసు నమోదుచేసి చేతులు దులుపుకోవటం మినహా ఏవిధమైన చర్యలు లేకపోవటం ప్రభుత్వ పాలకుల చిత్త శుద్ధిని, ఉన్నతాధికారుల ధోరణిని ప్రస్ఫుటం చేస్తున్నాయని. దాడులు జరిగితే పరామర్శించే రాష్ట్ర ప్రతిపక్ష నాయకుడు కూడా ఐదుగురు మృతి చెందిన ఘటనా స్థలానికి రాలేదని పలువురు విద్యావంతులు విమర్శిస్తున్నారు.

# అధినేత పిలుపుతో అవధుల్లేని ఆనందం

● సామాన్య కార్యకర్తలపై చంద్రబాబు ఆప్యాయత

**అమరావతి,ఆగష్టు 8 (వార్తాప్రభ) :** ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టాక క్షణం తీరిక లేకుండా పాలనా వ్యవహారాల్లో బిజీబిజీగా ఉన్న సీఎం చంద్రబాబు నాయుడు తనపై అంతులేని అభిమానాన్ని కనబరిచిన సాధారణ కార్యకర్తలను పిలుపించుకుని మాట్లాడిన ఆసక్తిర సన్నివేశం గురువారం సచివాలయంలో చోటు చేసుకుంది. ప్రతిపక్షంలో ఉండగా తాను పర్యటనలకు వెళ్లినప్పుడు నిత్యం తనను అనుసరించి అభిమానాన్ని చూపించిన ఇద్దరు కార్యకర్తలను గుర్తు పెట్టుకుని మరీ పిలిపించుకుని వారితో మాట్లాడారు. దెందులూరుకు చెందిన దుర్గాదేవి, వినుకొండకు చెందిన శివరాజు యాదవ్ తెలుగుదేశం పార్టీకి వీరాభిమానులు. చంద్రబాబు నాయుడు ప్రతిపక్షంలో ఉన్న సమయంలో రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడ పర్యటనకు వెళ్లినా అక్కడికి వచ్చేవారు. దెందులూరుకు చెందిన దుర్గాదేవి చంద్రబాబును కాన్వాయ్ తో పాటు స్కూటీపై వచ్చి ఉత్సాహంగా పాల్గొనేది. వినుకొండకు చెందిన శివరాజు యాదవ్ చంద్రబాబు పర్యటనలను ముందుగానే తెలుసుకుని అక్కడికి చేరుకునేవాడు. గత ప్రభుత్వం చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేసి జైల్లో పెట్టిన సమయంలో కూడా ఆ ఇద్దరు కార్యకర్తలు కొన్ని రోజులు రాజమండ్రిలోనే ఉండి బాబు ఎప్పుడు బయటకు వస్తారా అని ఆతృతగా ఎదురు చూశారు. తనపై అంతులేని అభిమానాన్ని కనబరిచిన ఆ ఇదరిని గుర్తించిన సీఎం చంద్రబాబు నాయుడు వ్యక్తిగత సిబ్బంది ద్వారా ప్రత్యేకంగా గురువారం పిలిపించుకున్నారు. ఆప్యాయంగా పలకరించి వారి కుటుంబ నేపథ్యాన్ని వాకబు చేశారు. సాక్షాత్తూ తమ అభిమాన నాయకుడే నేరుగా తమతో మాట్లాడటంతో దుర్గాదేవి, శివరాజు



యాదవ్ ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. పార్టీ కార్యకర్తలకు చంద్రబాబు ఎంత విలువ ఇస్తారన్నదానికి ఇదొక మచ్చుతునక.

# ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గంలో 12 పోలింగ్ కేంద్రాల్లో మళ్లీ ఓట్ల లెక్కింపు

● ఇందుకుగాను ఆయన ఈవీఎంల మాక్? పోలింగ్ నిర్వహణ జరపాలని ఎన్నికల సంఘానికి డబ్బులు చెల్లించారు ● ఈ క్రమంలోనే అధికారులు ఇందుకోసం సన్నద్ధమవుతున్నారు.

**విజయవాడ,ఆగష్టు 8 (వార్తాప్రభ) :** ఒంగోలు శాసనసభ నియోజకవర్గంలోని 12 పోలింగ్ కేంద్రాలకు చెందిన ఈవీఎంల్లో మాక్ పోలింగ్ నిర్వహణకు అధికార యంత్రాంగం సన్నాహాలు చేస్తోంది. 2024 సార్వత్రిక ఎన్నికల్లో ఒంగోలు అసెంబ్లీ స్థానం నుంచి 26 మంది అభ్యర్థులు పోటీ చేశారు. వీరిలో టీడీపీ అభ్యర్థి దామచర్ల జనార్దన్ విజయ ఢంకా మోగించారు. నియోజకవర్గ చరిత్రలో గతంలో ఎన్నడూ లేని విధంగా 34,060 ఓట్లతో ఆయన వైఎస్సార్సీపీ అభ్యర్థి బాలినేని శ్రీనివాసరెడ్డిపై గెలుపొందారు. అయితే ఓటింగ్ సరళి, ఈవీఎంలపై తనకు అనుమానాలున్నట్లు వైఎస్సార్సీపీ అభ్యర్థి, మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి అంటున్నారు.

**మొత్తం 12 కేంద్రాల్లో:** పన్నెండు పోలింగ్ కేంద్రాల్లోని ఈవీఎంల మాక్ పోలింగ్ నిర్వహణ చేపట్టాలని బాలినేని శ్రీనివాసరెడ్డి చెబుతున్నారు. ఇందులో భాగంగా ఆయన రూ.5.44 లక్షల నగదును ఎన్నికల సంఘానికి చెల్లించారు. అందుకు తీసుకోవాల్సిన చర్యలపై ఇప్పటికే కలెక్టర్ తమీమ్ అన్సారియా హైదరాబాద్‌లో శిక్షణ పొందారు. ఈ మేరకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ క్రమంలోనే మే 13 నాటి ఎన్నికల్లో వినియోగించిన 6, 26, 42, 59, 75, 76, 123, 184, 192, 199, 245, 256 పోలింగ్ కేంద్రాల్లోని ఈవీఎంల ఓట్లను లెక్కించనున్నారు. ఇందుకోసం ఈ నెల 19 నుంచి 24వ తేదీ మధ్యలో ఈవీఎంల మాక్ పోలింగ్ నిర్వహించేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. ఇందుకు సంబంధించి త్వరలోనే తేదీ ఖరారు చేయనున్నారు. దీనిపై మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డికి అధికారులు సమాచారం అందించనున్నారు. మరోవైపు ఈ ప్రక్రియ నిర్వహణ కోసం బెల్ కంపెనీ ప్రతినిధులను కూడా వారు ఆహ్వానించనున్నారు.

# రియల్ ఎస్టేట్ రంగ సమస్యల పరిష్కారానికి త్వరలో ఉన్నత స్థాయి సమీక్ష

● నెరెడ్కో ప్రతినిధులతో రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్



**అమరావతి, ఆగష్టు 8 (వార్తాప్రభ) :** రియల్ ఎస్టేట్ రంగం ఎదుర్కుంటున్న సమస్యలను పరిష్కరించేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ అన్నారు. నిర్మాణ రంగంపై లక్షలాది మంది కార్మికులతో పాటు, పలు ఇతర రంగాలు కూడా ఆధార పడి ఉన్నాయన్నారు. నేషనల్ రియల్ ఎస్టేట్ డెవలప్ మెంట్ కౌన్సిల్ (నెరెడ్కో) ప్రతినిధుల బృందం గురువారం సచివాలయంలో మంత్రిని కలిసి తమ పరిశ్రమ ఎదుర్కొంటున్న విభిన్న సమస్యలను ప్రస్తావించారు. దాదాపు అరగంటలకు పైగా జరిగిన సమావేశంలో నెరెడ్కో ప్రతినిధులు గత ప్రభుత్వం ప్రవేశ పెట్టిన విభిన్న విధానాల పట్ల తమ అసంతృప్తిని వ్యక్త పరిచారు. అమరావతి ప్రాంతంతో సహా రాష్ట్ర వ్యాప్తంగా రియల్ ఎస్టేట్ రంగాన్ని ఇక్కట పాలు చేసారని నెరెడ్కో రాష్ట్ర అధ్యక్షుడు గద్దె చక్రధరరావు మంత్రి అనగాని దృష్టికి తీసుకువచ్చారు. భూసర్వే పేరిట ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన చట్టాలను రద్దు చేయాలని కోరారు. ఎల్ పిఎం నెంబర్ విధానం వల్ల ఎటువంటి ఉపయోగం లేదని, దీని వల్ల కొత్త సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయని వివరించారు. నాలా (నాన్ అగ్రికల్చరల్ ల్యాండ్ అసెస్మెంట్) పన్నును గణనీయంగా పెంచుతూ పోతున్నారని దానిని హేతుబద్ధం చేయాలని సెంట్రల్ జోన్ అధ్యక్షుడు సందీప్ మండవ కోరారు. ఉమ్మడి అభివృద్ధి ఒప్పందం (జెడిఎ) కోసం రిజిస్ట్రేషన్ ఛార్జీలు మినహాయింపుతో డెవలపర్లపై ఆర్థిక భారాన్ని తగ్గించాలని విన్నవించారు. కనీసం ఒక సంవత్సరం పాటు రిజిస్ట్రేషన్ చార్జీలు పెంచకుండా చూడాలని రాష్ట్ర కార్యనిర్వాహక ఉపాధ్యక్షుడు కిరణ్ పరుచూరి అన్నారు. జాయింట్ డెవలప్మెంట్ ప్రాజెక్టలను ప్రోత్సహించేలా నిబంధనలు సరళీకరించాలన్నారు. వ్యవసాయ భూమిని గృహ వినియోగ అవసరాలకు మార్చే సమయంలో భూమి లెక్కింపును ఎకరాలలో తీసుకోవాలని నెరెడ్కో ప్రతినిధులు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా మంత్రి అనగాని మాట్లాడుతూ ము ఖ్యమంత్రి రియల్ ఎస్టేట్ సమస్యల పరిష్కారం పట్ల సానుకూలంగానే ఉన్నారని, రానున్న రోజుల్లో అన్ని విభాల సమన్వయంతో ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించి ప్రతి సమస్యకు పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చారు.

# విద్యార్థి దశ నుండే లక్ష్యాలు నిర్దేశించుకోవాలి..



**కాకినాడ,ఆగష్టు 8 (వార్తాప్రభ) :** విద్యార్థి దశ నుండే లక్ష్యాలను నిర్దేశించుకోవాలని ఏపీ అటవీ అకాడమీ మాజీ డైరెక్టర్ జనరల్ ఎమ్.రామప్రసాద్ అన్నారు. జెఎన్టీయుకె ప్రాంగణంలో గురువారం ఉదయం అలూమ్ని ఆడిటోరియం నందు మొదటి సంవత్సరం బీటెక్ మరియు మెడికల్ విద్యార్థులకు "శ్రేష్టత (ఎక్సెలెన్స్) కోసం లక్ష్యాన్ని నిర్దేశించడం – పరివర్తన చెందేందుకు శిక్షణ" అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి ఇన్చార్జి ఉపకులపతి ప్రొ. కెవిఎస్‌జి. మురళీకృష్ణ ముఖ్యఅతిథిగా, విశిష్ట అతిథిగా డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి శిక్షణా సంస్థ మాజీ డైరెక్టర్, ఆంధ్రప్రదేశ్ ఫారెస్ట్ అకాడమీ మాజీ డైరెక్టర్ జనరల్, రిటైర్డ్ ఐఎఫ్ఎస్ అధికారి ఎం. రామప్రసాద్ విచ్చేయగా గౌరవ అతిథులుగా రెక్టార్ ప్రొ. కెవి. రమణ, యుసిఇకె ప్రిన్సిపాల్ ప్రొ.ఎన్.మోహన్రావు, వైస్ ప్రిన్సిపాల్ ప్రొ.కె. మీరా సాహెబ్ లు విచ్చేశారు. సదస్సుకు యుసిఇకె పెట్రోలియం ఇంజనీరింగ్ విభాగాధిపతి డా. కె. కృష్ణభాస్కర్ కో–ఆర్డినేటర్ లుగా వ్యవహరించారు. ఈ సందర్భంగా వీసీ ప్రొ. కెవిఎస్జీ. మురళీ కృష్ణ మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే పరివర్తన చెందేందుకు శిక్షణ పొందాలన్నారు. విద్యార్థులకు జ్ఞానం ద్వారా సమాచారం, శిక్షణ, పరివర్తన చెందేందుకు ఇటువంటి సదస్సులు ఎంతగానో ఉపకరిస్తాయన్నారు. విద్యార్థి దశ నుండే దిగ్గజాల అడుగుజాడల్లో నడిస్తే ఉన్నత శిఖరాలకు ఎదగవచ్చునన్నారు.విశిష్ట అతిథి ఎం.రామప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థి దశలోనే లక్ష్యాన్ని నిర్దేశించుకుంటే సంతోషంగా జీవించవచ్చునన్నారు. విద్యార్థిగా ఉన్నప్పటి నుండి కలలను కని లక్ష్యాన్ని చేధించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం ఇన్చార్జి ఉపకులపతి ప్రొ. కెవిఎస్ జి. మురళీకృష్ణ, రెక్టార్ ప్రొ.కెవి. రమణ మరియు అధికారులు ఎం. రామప్రసాద్ను సత్కరించారు.ఈ కార్యక్రమంలో రెక్టార్ ప్రొ. కెవి. రమణ, ఇన్చార్జి రిజిస్ట్రార్ ప్రొ. వి.రవీంద్ర నాథ్, ఓఎస్డి ప్రొ.డి. కోటేశ్వరరావు, డైరెక్టర్లు, విభాగాధిపతులు, అధ్యాపకులు, మొదటి సంవత్సరం ఇంజనీరింగ్ మరియు మెడికల్ విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ఎపిఈసెట్ లో మొత్తం 20,969 సీట్లు భర్తీ

● ప్రవేశాల కన్వీనర్ గుమ్మల గణేష్ కుమార్



**అమరావతి, ఆగష్టు 8 (వార్తాప్రభ) :** ఇంజనీరింగ్ రెండో సంవత్సరం ప్రవేశాలకు నిర్దేశించిన ఎపిఈసెట్ 2024 తుదిదశ సీట్ల కేటాయింపును పూర్తి చేసినట్లు సాంకేతిక విద్యా శాఖ సంచాలకులు, ప్రవేశాల కన్వీనర్ గుమ్మల గణేష్ కుమార్ తెలిపారు. గురువారం సీట్ల కేటాయింపును విడుదల చేసామని ఈ నెల 9 నుండి 13వ తేదీ లోపు విద్యార్థులు అయా కళాశాలల్లో వ్యక్తిగత అన్ లైన్ రిపోర్టింగ్ తో పాటు కళాశాలలో కూడా నమోదు కావలసి ఉందన్నారు. తుదిదశ ప్రవేశాల అనంతరం 240 కళాశాలలలో 41922 సీట్లు ఉండగా , 20969 భర్తీ అయ్యాయన్నారు. 19 విశ్వవిద్యాలయ కళాశాలల్లో 2181 సీట్లు ఉండగా 1823 మంది సీట్లు పొందారన్నారు. 221 ప్రవేటు ఇంజనీరింగ్ కళాశాలల్లో 39741 సీట్లుకు గాను 19146 సీట్లు భర్తీ చేసామని గణేష్ కుమార్ వివరించారు. ఎపిఈసెట్ 2024 లో 32,881 మంది అర్హత సాధించగా, తుది దశ కోసం 2128 మంది రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. వీరిలో 2098 మంది అర్హత పొందారు. అయితే తుది దశలో అడ్మిషన్లు పొందిన సంఖ్య 4,890గా ఉంది. కళాశాలల యాజమాన్యాలు ఆగష్టు 14లోపు భర్తీ అయిన సీట్లు, విద్యార్థుల వివరాలను సాంకతిక విద్యా శాఖకు పొందుపరచవలసి ఉందని కన్వీనర్ వివరించారు.

In the Court of The Motor Vehicle Accidents Claims Tribunal -Cum- XIIth Additional District Judge At Vijayawada
M.V.O.P. No. 249/2023
Between :-
Bethapudi Jaya Naga Parameswara Rao .... Petitioner
And
1. Challa Gopi Raja
2. Vasa Sambasiva Rao
3. Shriram General Insurance Company Limited, Rep. by Legal Manager, Vijayawada-8. .... Respondents

To
Respondent No. 1 :
Challa Gopi Raja,
S/o. Sambasiva Rao, Hindu,
Aged About 24 Years,
Resident of Door No. 9-379/1,
Salam Hotel Center, Railway Quarters Backside, Tadepalli,
Guntur District-522501
Driver of Tractor Bearing No. AP07 TG 4062.

పై నెంబరు M.V.O.P. కేసులో పిటీషనరు 1, 2 మరియు 3వ రెస్పాండెంట్లపై నష్టపరిహారం కోరుతూ పిటీషన్ దాఖలు చేసి యున్నారు. సదరు పిటీషన్‌లో 1వ రెస్పాండెంటుకు కోర్టు వారు ఎన్నిసార్లు నోటీసులు పంపినను తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నందు వలన మీ హాజరు నిమిత్తం కోర్టు వారు ది. 22-8-2024వ తేదీనకు వాయిదా వేసి యున్నారు. కావున ఆ రోజు ఉదయం గం. 10-30 ని.లకు మీరు ప్రత్యక్షంగా గాని, వకీలు ద్వారా గాని హాజరు కావలెను. అట్లు హాజరు కానిచో సదరు కేసు మీ వరోక్షమందు తీర్మానించెదరని ఇందు మూలముగా తెలియజేయడమైనది.

వాయిదా తేది : 22-8-2024
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము)
పి. కొండలరావు
పిటీషనరు తరపున అడ్వకేటు
భవానీపురం, విజయవాడ.
సెల్ : 9490754422
8-8-2024

In the Court of The 7th Addl. Senior Civil Judge At Vijayawada
E.A. /2024 In E.P. 150/2022
In
O.S. No. 983/2012
Between :-
Tadepalli Balakrishna Rao (Died) And His L.Rs .... D.H.Rs
And
Kanduri Uma Maheswarudu (Died) His L.Rs Wife and Daughters .... J.D.Rs
NOTICE

పై నెంబరు E.P. నందు J.D.R. 2 to 5 వారలైన కాండూరి కనకదుర్గ, W/o. Late ఉమామహేశ్వరుడు, 23-6-35, కొమ్మువారి వీధి, సత్యనారాయణపురం. (2).దుర్గా శిరీష, D/o. Late ఉమా మహేశ్వరుడు, (3).జగదాంబ, D/o. Late ఉమా మహేశ్వరుడు మరియు దుర్గా స్వాతి, D/o. Late ఉమామహేశ్వరుడు అందరూ D.No. 23-6-35, కొమ్మువారి వీధి, సత్యనారాయణపురం,విజయవాడ-520011 నివాసులు వారలకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపిననూ అందుకోని కారణము వలన ది. 6-8-2024వ తేదీన శ్రీ కోర్టు వారు Paper Publication ద్వారా వారికి నోటీసులు పంపమని Order వేసినారు. కావున పైన తెల్పిన J.D.R. లు ఈనెల 20వ తారీకున స్వయముగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరయి వారి వాదనలు వినిపించగలరు. లేని ఎడల వారి పరోక్షములో E.P. Decide చేయుబడునని తెలియు చేయడమైనది.

వాయిదా తేది : 20-8-2024
(By Order)
T.V. Lakshmi
Advocate
Vijayawada.
Cell : 9849560714.
8-8-2024

మహారాజశ్రీ రెండవ అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, విజయవాడ
I.P. No. 83/2023
Between :-
పిళ్ళ నాగరాజు ... పిటీషనర్
And
1. ములగడ తారక రామ దుర్గ వరప్రసాదు
2. నుట్ల భవ్య
... Respondents 1 & 2

పై తెలిపిన I.P. నందు 1వ రెస్పాండెంట్ అయిన మీరు కోర్టు ద్వారా నోటీసులు పంపిననూ తీసుకొనలేదు. కావున రెస్పాండెంట్ 1 అయిన మీ హాజరు నిమిత్తం తేది. 20-8-2024నకు వాయిదా వేసినారు. ఆ రోజున ఉదయం గం. 10-30 ని.లకు మీరు వ్యక్తిగతంగా హాజరు కావలెను. లేని యెడల మీకు వ్యతిరేకంగా తీర్మానించబడును

వాయిదా తేది : 20-8-2024
Time : ఉ.గం. 10-30 ని.లకు
(By Court Order)
K. SATYA SAI KUMAR
ADVOCATE
8, SAI DATTA TOWERS
Seshadri Sastry St.,
Governorpet,
VIJAYAWADA-520 002.
Cell : 9849306635, 9492106635
8-8-2024

**వార్తాప్రభ - పంచాంగం**

**9-8-2024 శుక్రవారం**

శ్రీ క్రోధి నామ సంవత్సరం, దక్షిణాయనం, వర్షఋతువు, జ్యేష్ఠమాసం, కృష్ణపక్షం. ఆషాఢమాసం, శుక్లపక్షం

తిథి : పంచమి 03.15 వరకు
నక్షత్రం : హస్త 02.44 వరకు
వర్జ్యం : 15.33 నుండి 17.09 వరకు
దుర్ముహూర్తం : 08.21 నుండి 09.12 వరకు
రాహుకాలం : 10.46 నుండి 12.22 వరకు
మంచి సమయం : 19.57 నుండి 21.45 వరకు
సూర్యోదయం : 5.46కి
సూర్యాస్తమయం : 6.31కి







## నాగచైతన్యతో శోభిత నిశ్చితార్థం.. ధ్రువీకరించిన నాగార్జున!

అక్కినేని వారింట మరోసారి పెండ్లి బాజాలు మోగనున్నాయి. సమంతతో విడాకులు తీసుకున్న నాగచైతన్యకు తాజాగా నటి శోభితా ధూళిపాళ్లతో నిశ్చితార్థం జరిగింది. ఈ విషయాన్ని ఆయన తండ్రి హీరో నాగార్జున ప్రకటించారు. గురువారం ఉదయం ఈ జంటకు నిశ్చితార్థం జరిగిందని ఆయన తెలిపారు. ఆమెను తమ కుటుంబంలోకి సంతోషంగా స్వాగతిస్తున్నామని నాగార్జున అన్నారు. అలాగే ఈ ప్రేమ, సంతోషం జీవితాంతం కొనసాగాలని నాగార్జున ఆకాంక్షించారు.

## తలసేమియా వ్యాధిగ్రస్తులకు అండగా కస్టమ్స్ ఉద్యోగులు..




**కాకినాడ,ఆగష్టు 8 (వార్తాప్రభ) :** తలసేమియా వ్యాధిగ్రస్తులకు అండగా కస్టమ్స్ అధికారులు, ఉద్యోగులు స్వచ్ఛంద రక్తదానం చేశారు. కాకినాడ కస్టమ్స్ కార్యాలయంలో జరిగిన రక్తదాన శిబిరంలో ఉద్యోగులతో బాటు ఆదిత్య విద్యార్థులు, కెఎస్పీఎల్, యూపీఎస్ఎల్, కోరమాండల్, సాయి ఆయిల్ ఫీల్డ్, సాన్ మెరైన్ ,తదితర సంస్థలు నుండి ఉద్యోగులు రక్తదానం చేశారు.శిబిరాన్ని కమిషనర్ సాధు నరసింహ రెడ్డి,చీఫ్ కమిషనర్ సంజయ్ రాధి సూచనల మేరకు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కమిషనర్ సాధు నరసింహ రెడ్డి మాట్లాడుతూ తలసేమియా వ్యాధిగ్రస్తులకు నిరంతరం రక్తం అవసరమౌతుందని,వారికి అండగా ఉండేందుకు రాష్ట్ర వ్యాప్తంగా కస్టమ్స్ ఉద్యోగులు నాలుగు వేల యూనిట్లు రక్త దానం చేస్తున్నారన్నారు.బాధ్యత గల పౌరులు రక్తదానానికి ముందుకు రావాలని సూచించారు.అసిస్టెంట్ కమిషనర్ ఎమ్. శ్రీనివాస్, అసిస్టెంట్ కమిషనర్ అబ్దుల్ అజీమ్,సూపరింటెండెంట్ కె.శివకుమార్, భాను,దయానంద్ , వై, శ్రీనివాస్,కస్టమ్స్ ఉద్యోగులు పాల్గొనగా రెడ్ క్రాస్ సంస్థ రక్తం సేకరించింది.

## అమ్మవార్లకు శ్రావణ మాస చీర సారే సమర్పించిన భక్తులు




**జి.కొండూరు,ఆగష్టు 8 (వార్తాప్రభ) :** స్థానిక కోదండ రామాలయంలో విగ్రహ దాతలు కీర్తిశేషులు పెద్దగమళ్ళ వెంకటేశ్వరరావు పద్మావతి కుటుంబీకులు డాక్టర్. నాగరాజు-నాగరాణి దంపతులు వారి గృహము నుంచి సీతమ్మవారికి బుధవారం చీర సారె,పూలు,గాజులతో సమర్పించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.గ్రామంలోని అమృత లింగేశ్వర స్వామి దేవాలయంలో పార్వతి దేవికి, చెన్నకేశవ స్వామి దేవాలయంలో స్వామివారికి ఆండాలమ్మ శ్రీ రాజరాజేశ్వరి దేవి అమ్మవార్లకు సారె సమర్పించారు. ఉదయం నుంచి ఎడతెరిపి లేకుండా వర్షం పడుతున్నప్పటికీ అధిక సంఖ్యలో విచ్చేసిన మహిళా భక్తులు వర్షంలో తడుస్తూ మంగళ వాయిద్యాల మధ్య పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో భక్తులు దుర్గాభవాని, నాగ రాజ్యలక్ష్మి, నాగశిరీష విజయ కవిత, వాణి భక్త భజన బృందం సభ్యులు సుజాత ,శేష బాల, భ్రమరాంబ తదితర భక్తులు పాల్గొన్నారు.

## బంటుమిల్లి తహసీల్దార్ గా భరత్ రెడ్డీ



**కృత్తివెన్ను,ఆగష్టు 8 (వార్తాప్రభ) :** బంటుమిల్లి మండల తహసీల్దార్ వి. వి భరత్ రెడ్డీ సాధారణ బదిలీల్లో భాగంగా బుధవారం తహసీల్దార్ కార్యాలయంలో బాధ్యతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా బంటుమిల్లి డిప్యుటీ తహసీల్దార్ కట్టా రామ్ శివ, సీనియర్ అసిస్టెంట్ శంకర్, రెవిన్యూ సిబ్బంది ఘనంగా స్వాగతం పలికారు. తహసీల్దార్ భరత్ రెడ్డీ గతంలో 2019 కి ముందు కృత్తివెన్ను మండలంలో కూడ విధులు నిర్వహించి సమర్థవంతమైన అధికారిగా పేరు తెచ్చుకున్నారు, ఈ కార్యక్రమం లో సర్వేర్ శ్రీనివాస్ ఒగేశ్వరావు చింతయ్య గంగజాలం రమేష్ వేణు తదితరులు పాల్గొన్నారు.

## మంద కృష్ణ మాదిగ ని అభినందించిన కుమార్ చౌదరి, ఒరుగంటి వెంకటేశ్వర్లు యాదవ్



**న్యూ ఢిల్లీ,ఆగష్టు 8 (వార్తాప్రభ) :** ఎన్నో దశాబ్దాలుగా మాదిగ సామాజిక వర్గానికి జరుగుతున్న అన్యాయాలను గుర్తించి అలుపెరగని పోరాటాలను చేస్తూ, ఎన్నో అవమానాలను బరిస్తూ, రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వాలతో చర్చలు జరుపుతూ, చివరిగా ఉన్నత న్యాయస్థానం సుప్రీమ్ కోర్ట్ తలుపులు తట్టి అంతిమంగా ఎస్సీ వర్గీకరణను సాధించిన ఎంఆర్పీఎస్ జాతీయ అధ్యక్షులు మంద కృష్ణ మదిగ ని సమైక్యఆంధ్ర పార్టీ అధ్యక్షుడు గొంటి కుమార్ చౌదరి మరియు అఖిల భారతీయ యాదవ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు, లాస్య ఇన్ఫోటెక్ అధినేత ఒరుగంటి వెంకటేశ్వర్లు యాదవ్ లు న్యూ ఢిల్లీ లో అభినందించి, శుభాకాంక్షలు తెలియజేశారు.

## గ్రామపంచాయతీల ఎన్నికలు తలదన్నేలా విద్యా కమిటీ ఎన్నికలు




**వీరులపాడు,ఆగష్టు 8 (వార్తాప్రభ) :** మండలంలో వివిధ మండల ప్రజా పరిషత్ జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యా కమిటీ ఎన్నికలో పెద్దాపురం గ్రామంలో ఉన్న మండల పరిషత్ విద్యా కమిటీ ఏకగ్రీవం జరిగింది. ఏకగ్రీవంగా విద్యా కమిటీ ఎన్నికలు జరిగినందుకు పాఠశాల అభివృద్ధికి నూతనంగా ఎన్నికైన వారు కృషి చేయాలనీ, పాఠశాల విద్యా కమిటీ ఏకగ్రీవం ఎన్నుకున్నందుకు పెద్దాపురం గ్రామ సర్పంచ్ మరియు తెలుగుదేశం నాయకులు వైఎస్ఆర్సిపి నాయకులు ఎన్నికైనవిద్యా కమిటీకి అభినందనలు తెలిపారు వివిధ గ్రామాల్లో జరుగుతున్న విద్యా కమిటీ ఎన్నికల్లో గ్రామ పంచాయతీ ఎన్నికల్లో తరహానే ఎన్నికలు జరుగుతున్నాయి.

## గర్భిణులకు ఆరోగ్య, రక్త పరీక్షలు




**ఇబ్రహీంపట్నం,ఆగష్టు 8 (వార్తాప్రభ) :** ప్రధాన మంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమంలో భాగంగా కొండపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణులకు గురువారం ఆరోగ్య మరియు రక్త పరీక్షలు నిర్వహించారు. అనంతరం తగిన సూచనలు, సలహాలు అందించి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ డి.శిరీష మాట్లాడుతూ ప్రతి నెలా 8, 9, 10 తేదీల్లో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితులు, సీజనల్ వ్యాధుల కాలం కనుక కొండపల్లి పీహెచ్ సీ పరిధిలోని గొల్లపూడి, రాయనపాడు, పైడూరుపాడు గ్రామాల్లో సచివాలయానికి రెండు టీమ్ లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు ఒక టీమ్ గా, ఎంఎల్ హెచ్ పీలు, ఆశ వర్కర్లు మరో టీమ్ గా యాక్షన్ ప్లాన్ ప్రకారం ప్రతిరోజు గృహ సందర్శనలు చేసి ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, కాచి చల్లార్చిన నీటిని తాగాలని ప్రచారం చేస్తూ, డయేరియా, జ్వరాలు, సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పిస్తున్నట్లు వివరించారు. జాతీయ లెప్రసీ నిర్మూలన కార్యక్రమంలో భాగంగా జరిగిన ఇంటింటి సర్వేలో అనుమానితులను గుర్తించి పీహెచ్ సీ లో పరీక్షించినట్లు తెలిపారు. ప్రజలందరూ సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డాక్టర్ శిరీష కోరారు.

## ఆగస్టు 10వ తేదీన జరగబోయే బీసీల సత్యాగ్రహ దీక్ష పోస్టర్ ఆవిష్కరణ

- పాల్గొన్న మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ మరియు బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్



**హైదరాబాద్, ఆగష్టు 8 (వార్తాప్రభ) :** బీసీ జన సభ రాష్ట్ర అధ్యక్షులు రాజా రాం యాదవ్ ఆధ్వర్యంలో హైదరాబాద్ లో సమగ్ర కుల జనగణన, స్థానిక సంస్థల బీసీలకు 42 శాతం రిజర్వేషన్ సాధన కోసం సత్యాగ్రహ దీక్ష కార్యక్రమాన్ని ఈనెల 10వ తారీఖు ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద నిర్వహించనున్నట్లు బీసీ నాయకులు వెల్లడి చేశారు. ఈ సందర్భంగా సోమాజిగూడ ప్రెస్ క్లబ్ ప్రాంగణంలో పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ మరియు బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్ హాజరై ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మండల్ సిఫార్సుల మేరకు రిజర్వేషన్లు కల్పించడం లేదని అన్నారు. బీసీలు తమ హక్కులు తాము సాధించుకోవాలంటే శాంతియుతంగా సత్యాగ్రహ దీక్ష ఒక్కటే మార్గం అని ఈ సత్యాగ్రహ దీక్షకు అందరి మద్దతు కావాలని ప్రతి ఒక్క బిసి నాయకులు ప్రజలు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా భేరి రామచందర్ యాదవ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం సమగ్ర కుల జనగణన జరపాలని బీసీలకు దామాషా పద్ధతిలో సీట్లు కేటాయించాలని స్థానిక సంస్థలు బీసీలకు 42 శాతం రిజర్వేషన్ సాధించాలని బీసీల హక్కులు బీసీలే అనుభవించేలా మనందరం ముందుకు నడవాలని నడుం బిగించాలని ఆగస్టు పదవ తారీఖున జరగబోయే సత్యాగ్రహ దీక్షలో ప్రతి బీసీ నాయకుడు పాల్గొనాలని బిసి ప్రజల మద్దతు కావాలని కోరారు.

## విద్యా కమిటీ ఎన్నికలలో టి.డి.పి. ఏకగ్రీవం



**వీరులపాడు, ఆగష్టు 8 (వార్తాప్రభ) :** వీరులపాడు మండలం జయంతి గ్రామంలో జరిగిన విద్యా కమిటీ ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ ఏకగ్రీవంగా అన్ని పాఠశాలను కైవసం చేసుకుంది జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చైర్మన్ గా మోర్ల ఆంజనేయులు, వైస్ చైర్మన్ గా ఇనపనూరి మాణిక్యం ఎన్నికైనారు. ప్రాథమిక పాఠశాల – 2 చైర్మన్ గా శీలం రమ్య, వైస్ చైర్మన్ గా మార్ల శిరీషలు, బీసీ కాలనీ ప్రాథమిక పాఠశాల కు చైర్మన్ గా బాడిస త్రివేణి, వైస్ చైర్మన్ గా సాధనాలకు కోటేశ్వరమ్మ లు ఎన్నికైనారు. ఎస్సీ కాలనీ ప్రాథమిక పాఠశాలలి చైర్మన్ గా ఐలపోగు మోషే, వైస్ చైర్మన్ గా చాట్ల వినీషా లు ఎన్నికైనారు.

## పాఠశాలకు అభివృద్ధి చేసి చూపిస్తా : క్లస్టర్ ఇంచార్జి ఖాసిం వలి




**నందవరం,ఆగష్టు 8 (వార్తాప్రభ) :** నందవరం మండల కేంద్రంలో మాచాపురం బీసీ కాలనీ ఎస్సీ కాలనీ లోని మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాల లో చైర్మన్ వైస్ చైర్మన్ పదవులు హెడ్ మాస్టర్ వీర నాగేంద్ర ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి మండల క్లస్టర్ ఇన్చార్జి మాచాపురం మాజీ సర్పంచ్ కాసింవలి ముఖ్య అతీతులుగా పాల్గొన్నారు. టిడిపి తరపున పాఠశాల నిర్వహణ చైర్మన్ గా మునిస్వామి ని మరియు వైస్ చైర్మన్ గా కదర్ల జయలక్ష్మి మరియమ్మ ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న టిడిపి మాజీ సర్పంచ్ ఖాసింవలి మాట్లాడుచూ పాఠశాల అభివృద్ధి కొరకు టిడిపి తరపున తమవంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే డాక్టర్ బివి జయనాగేశ్వర రెడ్డి దృష్టికి తీసుకెళ్ళి పాఠశాల అభివృద్ధి కొరకు తగిన నిధులు సరిపడేంత విడుదల చెయ్యాలని కోరుతామని హామీ ఇచ్చారు. అలాగే కొత్తగా ఎన్నికైన చైర్మన్ మరియు వైస్ చైర్మన్ లు బివి జయనాగేశ్వర రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేశారు. ఈ కార్యక్రమానికి కమిటి సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల ఉపాధ్యాయు తదితరులు పాల్గొన్నారు.

## ఫ్లెక్సీ షాపును ప్రారంభించిన ఎమ్మెల్యే మందుల సామేల్



**అడ్డగూడూరు,ఆగష్టు 8 (వార్తాప్రభ) :** అడ్డగూడూరు మండల కేంద్రంలో శాలిగౌరారం మండలం భైరవుని బండ గ్రామానికి చెందిన బీసం మహేష్ & శివ సోదరులు నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ మల్లికార్జున ఫ్లెక్సీ సెంటర్ ను తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మండలం మరింత అభివృద్ధి పథంలోకి రావాలని,ప్రజలకు అవసరాలు ఇక్కడే తీర్చే విధంగా ప్రతి షాపు వారు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోలబోయిన లింగయ్య యాదవ్ నాయకులు, కార్యకర్తలు,కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పేరా బత్తుల రమణ ఆధ్వర్యంలో ఘనంగా బుద్దా వెంకన్న జన్మదిన వేడుకలు



**విజయవాడ పశ్చిమ, ఆగష్టు 8 (వార్తాప్రభ) :** మాజీ ఎమ్మెల్సీ, తెలుగు దేశం ఉత్తరాంధ్ర ఇన్చార్జి బుద్దా వెంకన్న జన్మదిన వేడుకలు గురువారం స్థానిక చిట్టినగర్ సెంటర్లో 48వ డివిజన్ తెలుగు దేశం అధ్యక్షుడు పేరా బత్తుల రమణ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ప్రజలకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పేరాబత్తుల రమణ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కోసం బుద్దా వెంకన్న ఎంతో కృషి చేస్తున్నారని, ఆయనకు మంచి పదవి ఇవ్వాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు విజ్ఞప్తి చేశారు. పశ్చిమ నియోజకవర్గంనకు తమ నాయకులు బుద్దా వెంకన్న ,నాగుల్ మీరా రెండు కళ్ళు వంటి వారిని ఆయన అన్నారు. ఎన్డీఏ కూటమి అభ్యర్థుల విజయం కోసం బుద్ధ వెంకన్న ,నాగుల్ మీరా సారథ్యంలో తాము కృషి చేశామని చెప్పారు. తెలుగుదేశం నాయకులు ఉప్పాడి రాము మాట్లాడుతూ కనకదుర్గ ఫ్లైఓవర్ నిర్మాణ సారథి బుద్దా వెంకన్న అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నగర నాయకులు మైలవరపు వీరబాబు, 48 వ డివిజన్ టిడిపి నాయకులు మద్దినేని చెంచయ్య, ఎస్.కె. నాగూర్ , ముచ్చిపల్లి శ్రీను, ఎస్.కె సుభాని, నెర్లీ పోలయ్య , పిళ్లా సాయి, లొల్ల కరుణాకర్, రాయన రాజా, పేరాబత్తుల వీరకుమార్, తెలుగు మహిళ నాయకురాళ్ళు ఈది పార్వతి, ఇలిపిళ్ళ లక్ష్మి ,వీర్ల వెంకటరమణమ్మ, లింగం వాణి తదితరులు పాల్గొన్నారు.

## నగరంలో రద్దు చేసిన రూట్లల్లో సిటీ బస్సులు ఇకనైనా నడపండి




**(యేమినేని వెంకట రమణ)**

**విజయవాడ పశ్చిమ,ఆగష్టు 8 (వార్తాప్రభ) :** ఏపీఎస్ ఆర్టీసీ నష్టాల్లో ఉందనే నెపంతోనో మరో కరణాలతోనో నగరంలో కొన్ని రూట్లల్లో సిటీ బస్సులు రద్దు చేశారు. దీనివల్ల ప్రస్తుత విద్యా సంవత్సరంలో విద్యార్థులు తమకు సరైన సమయంలో సిటీ బస్సుల రవాణా చౌకర్యాలు లేక ఇక్కట్లు పడుతున్నారు. ప్రస్తుతం కొత్తవి 400 ఆర్టీసీ బస్సులు వచ్చాయి. ఇలాంటి తరుణంలో నగరంలో గతంలో రద్దు చేసిన రూట్లలో తిరిగి నడపాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు. ముక్యంగా విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని ఉర్మిళ నగర్ వైపు రద్దు చేసిన 5 యు,3 యు,రూటు బస్సులు నడపాలని వేడుకొంటున్నారు.ప్రస్తుతం ఈ ప్రాంతాన్ని సామాజిక వేలివేత లాగా సిటీ బస్సులు నడపడంలేదు. రూటు నెంబర్ 5 యు,అలాగే రూటు నంబర్ 3 యు బస్సులు ఆపేయడంతో ఆ ప్రాంతానికి చెందిన వేలాదిమంది విద్యార్థులు పడరాని పాట్లు పడుతున్నారు. చిట్టినగర్, సొరంగం, సితార సెంటర్,జోజినగర్ మీదుగా తిరిగి కబేలా. మీదుగా మిల్క్ ప్యాక్టరీ, లంబాడీ పేట చిట్టినగర్ కొత్తపేట పంజా సెంటర్ మీదగా కాళేశ్వరరావు మార్కెట్,పండిట్ నెహ్రూ బస్టాండ్ మీదుగా ఆటోనగర్ వరకూ ఈ 5 యు, 3 యు,సిటీ బస్సులు నడపొచ్చు,... అలాగే పండిట్ నెహ్రూ బస్టేషన్ నుండి చిట్టినగర్, మిల్క్ ఫ్యాక్టరీ, కే టి రోడ్డు, వై వి రావు సర్కిల్ మీదుగా సింగ్ నగర్ పైపుల రోడ్డు మీదుగా మామిడి కాయలు పాకలరోడ్డు మీదుగా పండిట్ నెహ్రూ బస్టేషన్ వరకు కొత్త రూటులో సిటీ బస్సులు నడపొచ్చు ఇలా అన్ని రూట్లల్లో ఆపొజిట్ రూటులో సిటీ బస్సులు నడపొచ్చు.దానివల్ల ఆర్టీసీ ఆదాయం పెరుగుతుంది. విద్యార్థుల కష్టాలు తీరుతాయి. రాష్ట్రంలో1400 కొత్త బస్సులు వస్తున్నాయని రాష్ట్ర రాష్ట్ర రవాణా శాఖ మంత్రి ఎమ్ రాంప్రసాద్ రెడ్డి అధికారికంగా ప్రకటించారు. అలాగే స్వచ్ఛ భారత్ లో భాగంగా కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ లో రాష్ట్రానికి 800 కొత్త బస్సులు కేటాయించిందని మంత్రి బహిరంగంగా ప్రకటించిన విషయం తెల్సిందే. ఐతే ముందుగా నగర వాసులను దృష్టిలో పెట్టుకొని గతంలో రద్దైన రూట్లలో సిటీ బస్సులు నడపాలని, అలాగే కొత్త రూట్లల్లో కూడా నడపాలని ప్రయాణికులు కోరుతున్నారు.

## ఏ పి ఐ ఐ సి కాలనీ ప్రజల సమస్యలను తీర్చేందుకు కృషి

- విజయవాడ నగరపాలక సంస్థ, ఐల కమిషనర్ల సంయుక్త పరిశీలన





**విజయవాడ పశ్చిమ,ఆగష్టు 8 (వార్తాప్రభ) :** విజయవాడ నగరపాలక సంస్థకు, ఐల కు ( ఇండస్ట్రియల్ ఏరియా లోకల్ అథారిటీ) సరిహద్దు ప్రాంతంగల ఏ పి ఐ ఐ సి కాలనీ ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర, ఐలా కమిషనర్ మధు, గురువారం ఉదయం సంయుక్తంగా పరిశీలించారు. వర్షపు నీటి నిల్వలు రోడ్డు మీద రాకుండా ఉండేందుకు , ఐలా వారు డ్రైనలలో డీసిల్టింగ్ చేస్తూ ఉండాలని, తద్వారా వర్షపు నీటి నిల్వలు రోడ్డుపైన నిలవకుండా డ్రైన్లలో వెళ్లిపోయి ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఉంటుందని తెలిపారు. పారిశుద్ధ్య నిర్వహణ ఖచ్చితంగా జరగాలని ప్రజలకు పారిశుద్ధ్య నిర్వహణలో ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. తదుపరి చిట్టినగర్ పర్యటించి, కొండ ప్రాంత ప్రజలకు సురక్షితమైన ప్రాంతాలకు తరలిరావాలని నోటీస్లు జారీ చేయమని, మిగిలి ఉన్న కంచెపనులను సత్వరమే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో నాలుగో డివిజన్ కార్పొరేటర్ జాస్తి సాంబశివరావు, చీఫ్ ఇంజనీర్ ఎం.ప్రభాకర్ రావు, చీఫ్ సిటీ ప్లానర్ జి.వి.జి.ఎస్.వి ప్రసాద్, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పి.రత్నావళి, డిప్యూటీ కమిషనర్ (రెవెన్యూ) జి సృజన, డిప్యూటీ సిటీ ప్లానర్ జుబిన్ చీరన్ రాయ్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి.సామ్రాజ్యం, తదితరులు పాల్గొన్నారు.

## సమాజానికి సేవ చేసే వారిని కూటమి ప్రభుత్వం అభినందిస్తుంది

- శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య



**వీరులపాడు,ఆగష్టు 8 (వార్తాప్రభ) :** బుధవారం నాడు వీరులపాడు మండలం దాచవరం గ్రామం నందు విజయోత్సవ వేడుకల్లో శాసనసభ్యులు తంగిరాల సౌమ్య పాల్గొన్నారు. అనంతరం దాచవరం మల్నీడి పిచ్చయ్య జ్ఞాపకార్థంతో వారి మనవడు శ్రీనివాసరావు ఏర్పాటు చేసిన నూతన మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశ ప్రగతికి పల్లెలే పట్టు కొమ్మలని జాతి పిత గాంధీ అన్నారు. గ్రామాలు అభివృద్ధి చెందితే దేశం అభివృద్ధి చెందుతుందని, నాడు చంద్రబాబు జన్మభూమి పేరుతో ప్రజలను కూడా అభివృద్ధిలో భాగస్వామ్యం చేశారని గుర్తు చేశారు. ప్రతి గ్రామంలో ఇలా సమాజ సేవ చేయడానికి ముందుకు వచ్చే దాతలకు కూటమి ప్రభుత్వం అన్ని రకాలుగా సహాయం అందిస్తుందని అన్నారు. గ్రామ ప్రజల దాహార్తిని తీర్చడానికి ముందుకు వచ్చిన దాతలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపి సన్మానించిన ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య సన్మానించారు.

## పాఠశాల అభివృద్ధికి కృషి చేయండి - పిన్నెంటి రత్తయ్య



**కృత్తివెన్ను,ఆగష్టు 8 (వార్తాప్రభ) :** పాఠశాల అభివృద్ధి కృషి చేయాలని తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పిన్నెంటి రత్తయ్య అన్నారు. గురువారం లక్ష్మీపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నూతనంగా ఎన్నికైన పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ కొప్పర్తి భాస్కరరావు వైస్ చైర్మన్ గొడవర్తి శ్రీదేవి మరియు సభ్యులను ప్రత్యేకంగా అభినందించా రు. ఈ సందర్భంగా రత్తయ్య మాట్లాడుతూ పాఠశాలలో ఉపాధ్యాయుల పనితీరు విద్యార్థులకు అవసరమైన వసతులు మొదలైన వాటిపై దృష్టి పెట్టాలన్నారు. కమిటీ సభ్యులందరూ పాఠశాలను కనీసం నెలకు రెండు సార్లు అయినా పర్యవేక్షించాలన్నారు. యాజమాన్యం కమిటీ ఏ ఏ అంశాలపై పనిచేస్తుందనే విషయం ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలన్నారు. ఉన్నత స్థాయి అధికారులతో మాట్లాడి పాఠశాల అభివృద్ధి కోసం తమవంతుగా భాగస్వామ్యం కావాలన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో విద్యా వ్యాప్తి కోసం ఎన్నో పథకాలను ప్రవేశపెడుతున్నామన్నారు. బందరు పార్లమెంటు సభ్యులు వల్లభనేని బాలశౌరి పెడన నియోజకవర్గ కూటమి శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ సారధ్యంలో అద్భుతంగా పనిచేసి అద్భుతమైన ఫలితాలను తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జగన్మోహన్ రావు తెలుగుదేశం పార్టీ నాయకులు చౌదుల కృష్ణ కొప్పర్తి రంగారావు అందే పెదకాపు పాలపర్తి తాతాజీ కొప్పర్తి ఏసు చిలంకుర్తి శివకృష్ణ జనసేన నాయకులు కొప్పర్తి శివ, ఎలుగుబంటి కృష్ణ పులగం సత్యనారాయణ కొప్పర్తి శివ లక్ష్మీపురం గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ చామన గంగాజలం తెలుగుదేశం జనసేన బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# బాలల హక్కులు పరిరక్షించాలి - వి.దుర్గా ప్రసాద్

● వెలగలేరు జెడ్పి పాఠశాలలో బాలల హక్కులు, యోగ పై అవగాహన



జి.కొండూరు, ఆగష్టు 8 (వార్తాప్రభ) : బాలలకు కల్పించిన హక్కులను పరిరక్షించేందుకు అందరూ కృషి చేయాలని జిల్లా బాలల పరిరక్షణ విభాగం(ఐసిపిఎస్) వి.దుర్గారావు అన్నా రు.బేటి బచావో బేటి పడావో కార్యక్రమంలో భాగంగా జి.కొండూరు మండలంలోని చనమోలు పకీర్ రాయుడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఐసిడిఎస్ మైలవరం ప్రాజెక్టు పరిధిలోని వెలగలేరు సెక్టార్ సూపర్వైజర్ ఐ.అన్నమ్మ ఆధ్వర్యంలో బాలల హక్కులు,యోగ పై విద్యార్థి ధ్యాస అంశాలపై గురువారం అవగాహ న సదస్సు జరిగింది.ఈ సందర్భంగా దుర్గారావు మాట్లాడుతూ బాలల హక్కు ల పరిరక్షణ చట్టాల పట్ల అవగాహనతో ఉండాలన్నారు.దీని ద్వారా బాలల సంక్షేమం– సంరక్షణ మరింత జాగ్రత్తతో చేయవచ్చన్నారు. యోగ పై విద్యార్థుల కు ధ్యాస ఉండాలన్నారు.అన్నమ్మ మాట్లాడుతూ బాలల సంరక్షణకు ఉన్న చట్టాలను మరింత లోతుగా అర్థం చేసుకోవాలన్నారు.యోగ వల్ల కలిగే ప్రయోజనాల గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యా యురాలు కె.పద్మ , పిడి కె.మార్థమ్మ, ఓఎస్ సి చందన, విఎమ్ఎమ్ మోహన్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సస్యశ్యామల వాతావరణానికి ప్రధానకారణభూతులు వారే



విస్సన్నపేట,ఆగష్టు 8 (వార్తాప్రభ) : సస్యశ్యామల గ్రామ వాతావరణానికి గ్రామాలలోని పెద్దలే ప్రధాన కారణమని నరసాపురం గ్రామంలోని ఎస్ఎంసి అధ్యక్షుని ఏకగ్రీవ ఎన్నిక నిరూపించింది. గ్రామం కోసం ప్రజల కోసం వారికి ఉన్నత విద్య అందించే లక్ష్యంగా పాఠశాలలలో విద్యార్థుల శాతం తగ్గకుండ ప్రాథమిక పాఠశాలలలోని హాజర్ శాతం నుండి డ్రాప్ అవుట్ కాకుండా ప్రభుత్వ పాఠశాల నుండి ప్రైవేటు పాఠశాలలకు విద్యార్థులు జారిపోకుండా అదే సమయంలో విద్యార్థులు తగ్గితే సంబంధిత ఉపాధ్యాయుడు పోస్ట్ పోకుండా ఉండేందుకుగాను గ్రామంలో విద్యార్థుల తల్లిదండ్రులతో కనెక్టివిటీ ఉన్నటువంటి పెద్దలలో ఒకరు నరసాపురం గ్రామానికి చెందిన గోటేటి సుబ్రహ్మణ్యేశ్వర రావు( బుడ్డయ్య) కావటం కొసమెరుపుగా చెప్పుకోవచ్చు. గ్రామ అభ్యుదయమే దేశానికి పట్టుకొమ్మ అని చెప్పే మేధావులు దానికి కారణమైన గ్రామ పెద్దలను ఎప్పుడూ ఎవరు కూడా మరవరాదని సర్వత్రా అంటున్నారు. గ్రామాలలో గ్రామ పెద్దలకు ప్రతి కుటుంబంతో అక్క అన్న బాబాయ్ పిన్ని చెల్లి పెద్దమ్మ మామయ్య అత్తమ్మ అంటూ ఆత్మీయత అనురాగం అనుబంధాలతో మిళితమై కుటుంబ విషయాలు సైతం చెప్పుకుంటూ ఉంటూ ఉంటారు. పట్టణ ప్రాంతాలలో నమస్తే సార్ అంటూ తాను వెళుతున్న బండి మీదనే ఉండి వెళ్ళిపోతూ ఉండే సంస్కృతి మనదైతే గ్రామీణ ప్రాంతాలలో గ్రామ పెద్ద ఇంటికి ఆమడ దూరాన తన వాహనాన్ని ఆపి ఇంటి ప్రక్కన చెప్పులు విడిచి భుజంపై ఉన్న తుండును నడుముకి కట్టుకొని వినమ్రతతో వంగి రెండు చేతులెత్తి నమస్కరించి తమ కుటుంబానికి వచ్చిన ఆనందమైనా ఆపదైనా లాభమైన నష్టమైన కష్టమైన చెప్పుకోవడం పరిపాటిగా జరుగుతుంది. ఉదాహరణకు ప్రసాద్ అనే కారు డ్రైవర్ ఇటీవల పట్టణ ప్రాంతంలో ఉన్న ప్రైవేట్ విద్యా సంస్థకి తన ఇద్దరు పిల్లలను పంపి వేయడంతో 21 మంది ఉన్న ప్రభుత్వ పాఠశాలలోనే తరగతి విద్యార్థులు 19 మంది హాజరు పడిపోవడం జరిగింది. అది తెలుసుకున్న బుడ్డయ్య విద్యార్థుల తండ్రికి ఫోన్ చేయగా చేసిన పది నిమిషాల లో రావడంతో మీ ఇద్దరు పిల్లలు స్కూల్ నుండి బయటకు వెళ్లడం వలన ఒక ఉపాధ్యాయ పోస్ట్ పోతుందని పోస్ట్ పోతే తిరిగి రాదని మన అందరి కోసం మన ఊరి కోసం మనబడి కోసం ముఖ్యంగా ఉపాధ్యాయ పోస్ట్ కోసం పిల్లలని వెనక తీసుకువచ్చి చేర్చాలని చెప్పడంతో పుస్తకాల కొరకు 5500 కట్టానని ప్రసాదు చెప్పటంతో ఆ డబ్బులు తాను ఇస్తానని చెప్పటంతో పిల్లలను తిరిగి ప్రభుత్వ పాఠశాలలో చేర్చడంతో కథ సుఖాంతం అయింది. ప్రతి విషయాన్ని సున్నితంగా మరియు లోతుగా అవగాహన చేసుకునే వ్యక్తిగా ప్రతి గ్రామంలో బుడ్డయ్య లాంటి వాళ్ళు ఉండబట్టే ఈరోజు గ్రామాలు సస్యశ్యామలంగా ఉన్నాయని చెప్పవచ్చు. నరసాపురం జిల్లా పరిషత్ హై స్కూల్ ఎస్ఎంసి ఛైర్మన్ గా నక్క రామకృష్ణ ఏకగ్రీవంగా ఎన్నికవ్వటంలో ఆయన పెద్దరికమే ప్రధాన కారణం అని ప్రత్యక్ష సాక్షంగా తెలుస్తోంది. ఎన్నిక కార్యక్రమంలో హై స్కూల్ హెచ్ఎం శోభాలత ఉపాధ్యాయులు పివి రామకృష్ణ అనిల్ శ్రీనివాసరెడ్డి విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల మేనేజ్మెంట్ కమిటీ ఎన్నికల లో విజయం సాధించిన టీడీపీ అభ్యర్థులు



హనుమాన్ జంక్షన్,ఆగష్టు 8 (వార్తాప్రభ) : ఈరోజు నిర్వహించిన ప్రభుత్వ పాఠశాల మేనేజ్మెంట్ కమిటీ ఎన్నికల లో టీడీపీ అభ్యర్థులు విజయం సాధించారు.. చైర్మన్ గా శ్రీ సోదిమళ్ళ శ్యామ్, వైస్ చైర్మన్ గా పరికల శైలజ అలాగే బోర్డు మెంబర్ లు విజయం సాధించారు. ఈ సందర్భంగా నూతన చైర్మన్ సోదిమళ్ళ శ్యామ్ మాట్లాడుతూ పాఠశాలలలో ఉపాధ్యాయులు పనితీరు విద్యార్థులకు అవసరమైన వసతులు మొదలైన వాటిపై దృష్టి పెట్టాలన్నారు. కమిటీ సభ్యులందరూ పాఠశాలను కనీసం నెలకి రెండుసార్లు అయినా పర్యవేక్షించాలన్నారు. యాజమాన్యం కమిటీ ఏఏ అంశాలపై పనిచేస్తుందని విషయాన్ని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలన్నారు.ఈ విజయానికి సహకరించిన తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులకు గ్రామ పెద్దలు కి యువత కి ధన్యవాదాలు తెలియజేశారు.

# తహశీల్దారు ను కలిసిన మండల బిజెపి నాయకులు



చేజర్ల,ఆగష్టు 8 (వార్తాప్రభ) : మండల భారతీయ జనతా పార్టీ నాయకులు గురువారం చేజర్ల తహసిల్దార్ ను కలిశారు. ఇటీవల నూతన బాధ్యతలు చేపట్టిన చేజర్ల తాసిల్దార్ ఏవి రమణరావును మర్యాద పూర్వకంగా కలిసి శాలువాలు కప్పి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ నాయకులు ప్రజలు ఇబ్బంది పడుతున్న పలు రెవెన్యూ సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు.ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు కుంకు బాలయ్య నాయుడు బత్తల కృష్ణయ్య కామంచి భద్రయ్య తెల్లపాటి వెంకట రామానాయుడు కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఎన్టీఆర్ జిల్లా జి.కొండూరు మండలం, జి.కొండూరు గ్రామంలోని ఎస్ ఎస్ ఆర్ రెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యా కమిటీ నూతన చైర్మన్, వైస్ చైర్మన్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన పజ్జూరు మంగేశ్వరరావు, పంపుల మేరీ లను అభినందించి శుభాకాంక్షలు తెలియజే స్తున్న స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు.
– జి.కొండూరు,ఆగష్టు 8 (వార్తాప్రభ) :

# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమం



కుత్బుల్లాపూర్,ఆగష్టు 8 (వార్తాప్రభ) : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం – పచ్చ దనం కార్యక్రమంలో భాగంగా గురువారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ముఖ్య అతిథిగా కమిషనర్ నర్సింహ, ఏ ఎమ్ ఓ హెచ్ భార్గవ్, ప్రజాప్రతినిధులతో కలిసి 132 డివిజన్ జీడిమెట్ల విలేజ్ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా హనుమంత్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం చాలా మంచి కార్యక్రమమని, ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరిచేందుకే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశమని, మొక్కలు నాటడం వల్ల సమాజానికి చాలా ఉపయోగమని, విద్యార్థులు విధిగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని తెలిపారు. మొక్కలు నాటడం వల్ల మన పరిసరాలు పచ్చదనంతో నిండి ఉంటాయని, అదే విధంగా మన పరిసరాల పరిశుభ్రత పరిరక్షణ కోసం మనమందరం కృషి చేయాలని, మన చుట్టు ప్రక్కన పరిసరాలు ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకొని స్వచ్ఛ ధనంతో ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు దమ్ముని శ్రవణ్ కుమార్, డివిజన్ అధ్యక్షులు బేకు శ్రీనివాస్, కమ్మరి సంతోష్ కుమార్, మధుసూదన్ రెడ్డి, బాలప్ప, రంగయ్య, పెంటయ్య, పుల్లం రాజు, నర్సింగ్ రావు, బిజె కిరణ్, లక్ష్మి, పద్మాలక్ష్మి, శ్యామల తదితరులు పాల్గొన్నారు.

# గీతమ్స్ లో వన మహోత్సవం




భీమవరం,ఆగష్టు 8 (వార్తాప్రభ) : పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని గీతమ్స్ స్కూల్ కరెస్పాండంట్ సిహెచ్ వి జి కె మూర్తి అన్నారు. బుధవారం స్థానిక గీత్తమ్స్ పాఠశాల ఆవం–ణలో వన మహోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సెక్రెటరీ, కరస్పాండెంట్ మాట్లాడుతూ మానవ మునుగడకు మొక్కలే ప్రాణాధారం అని చెప్పారు. నగరీకరణ, సుందరీకరణల పేరిట చెట్లను నరికి వేస్తున్నారని ఇది మంచిది కాదని ఆయన అన్నారు.ప్రతి ఒక్కరి ఇంటిలోనూ మొక్కలను పెంచి పోషించాలన్నారు.పరిరక్షణకు చెట్లే ప్రధాన మూలం అని విద్యార్థులుగా మనం చెట్లను నాటి పర్యావరణమును కాపాడే భాద్యతను తీసుకోవాలని విద్యార్థులకు తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ సి.సిహెచ్. మధులలిత ,విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేశారు.

# స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమం




కుత్బుల్లాపూర్,ఆగష్టు 8 (వార్తాప్రభ) : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్ పరిధి జీడిమెట్ల గ్రామం వెన్నెలగడ్డ చెరువు వద్ద తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న స్వచ్ఛదనం – పచ్చదనం కార్యక్రమం లో భాగంగా గురువారం మొక్కలు నాటే కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీజేపీ 132 జీడిమెట్ల డివిజన్ కార్పొరేటర్ చెరుకుపల్లి తారా చంద్రారెడ్డి, కుత్బుల్లాపూర్ సర్కిల్ డీసీ నర్సింహా, బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి విచ్చేసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమం లో ఏ.ఎం.ఓ.ఎచ్. భార్గవ్ నారాయణ,జె.రాజు, రాజు,రాజు, అరవింద్, సతీష్, ఎశ్వంత్, వెంకు, ఝాన్సీ, నార్లకంటి దుర్గయ్య, నార్లకంటి ప్రతాప్, సాయిలు, ప్రభాకర్ రెడ్డి, చక్రి,కూన మహేష్ గౌడ్, అంజయ్య, వీరేశం, నాగదీప్ గౌడ్, బాబీ నీలా, మాధురి, మహేష్, ఈశ్వర్, మూర్తి, శివ తదితరులు పాల్గొన్నారు.

# ముదినేపల్లిలో సర్దార్ పాపన్న గౌడ్ జయంతి పోస్టర్లు ఆవిష్కరణ



ముదినేపల్లి,ఆగష్టు 8 (వార్తాప్రభ) : భారతమాత ముద్దుబిడ్డ తొలి తెలుగు బహుజన చక్రవర్తి శ్రీశ్రీశ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ 374 వ జయంతి ఆహ్వానం పోస్టర్లను జై గౌడ్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి పరసా ఏడుకొండలు ఆధ్వర్యంలో ఏలూరు జిల్లా,కైకలూరు నియోజకవం–గం,ముదినేపల్లి మండలం,శ్రీహరిపురం శ్రీ షిరిడి సాయిబాబా ఆలయం నందు గురువారం ఆవిష్కరించారు.ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ,సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ 374 వ జయంతి వేడుకలు 17వ సంవత్సరం ఈనెల 11 తేదీన హైదరాబాద్ రవీంద్రభారతిలో నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. భరతమాత ముద్దుబిడ్డగా తొలి తెలుగు చక్రవర్తిగా ఏడున్నర నెలలు నల్గొండ సామ్రాజ్యాన్ని పాలించి గోదావరి నది, కృష్ణానది, భీమా నది, మధ్యనున్న ప్రాంతాన్ని 30 సంవత్సరాలు పాలించి 21 కోటలు కట్టించిన చక్రవర్తి శ్రీశ్రీశ్రీ సర్దార్ పాపన్న మహారాజ్ చరిత్ర ప్రపంచ ప్రసిద్ధిగాంచిందన్నారు.ఈ కార్యక్రమానికి భారీగా తరలిరావాలని ఏడుకొండలు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కైకలూరు నియోజకవర్గ గౌడ సంఘం అధ్యక్షులు పోలగాని నాగరాజు,పోసిన పాండు రంగారావు,నితిన్ సామ్రాట్,దాసరి శ్రీనివాసరావు, బొల్లా చిన్న రామ్మోహన్, తదితరులు పాల్గొన్నారు.

# విజయవాడలో క్రెడాయ్ సౌత్కాన్-2024 సదస్సు

● ఈ నెల 24, 25 తేదీల్లో అయాన్ కన్వెన్షన్‌లో నిర్వహణ

● సీఎం చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా సౌత్‌కాన్ సదస్సు ప్రారంభం

● హాజరుకానున్న ఐదు రాష్ట్రాల క్రెడాయ్ ప్రతినిధులు




విజయవాడ,ఆగష్టు 8 (వార్తాప్రభ) : కాన్ఫడరేషన్ ఆఫ్ రియల్ ఎస్టేట్ డెవలపర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (క్రెడాయ్) ఆంధ్రప్రదేశ్ చాప్టర్ ఆధ్వర్యంలో ఈ నెల 24, 25 తేదీల్లో సౌత్కాన్–2024 సదస్సును నిర్వహిస్తున్నట్లు క్రెడాయ్ జాతీయ కార్యదర్శి జి.రామ్ రెడ్డి తెలిపారు. ఈ విషయమై గురువారం నాడు మహాత్మాగాంధీ రోడ్డులోని ఓ ప్రైవేటు హోటల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రామ్ రెడ్డి మాట్లాడుతూ, విజయవాడలోని అయాన్ కన్వెన్షన్ సెంటర్‌లో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించే సౌత్కాన్– 2024ను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభిస్తారని తెలిపారు. ఈ సదస్సులో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, కేరళ, తమిళనాడు రాష్ట్రాలకు చెందిన అనేక మంది ప్రముఖులు, పారిశ్రామికవేత్తలు ఒకచోట చేర్చడం ద్వారా విజ్ఞానాన్ని ఇచ్చిపుచ్చుకోవడం, నిర్మాణాత్మక చర్చలను ప్రోత్సహించడానికి ముఖ్యంగా రియల్ ఎస్టేట్ రంగంలో టెక్నాలజీ షేరింగ్‌కి ఈ సదస్సు ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. క్రెడాయ్ ఆంధ్రప్రదేశ్ ఛైర్మన్ ఆళ్ల శివారెడ్డి మాట్లాడుతూ, దక్షిణాదిలోని ఐదు రాష్ట్రాల బిల్డర్లు సౌత్ కాన్‌లో పాల్గొంటారని చెప్పారు. రాష్ట్రంలో ప్రభుత్వం మారిన నేపథ్యంలో అమరావతి అభివృద్ధి చెందుతుందని తద్వారా విజయవాడ– గుంటూరు పెద్ద మెగా సిటీ అవ్వబోతుందన్నారు. సదస్సులో డబలపర్స్, కస్టమర్లు అందరికి ఇదో పెద్ద అవకాశమని తెలిపారు. మొదటిసారి జరిగే సౌత్ కాన్‌లో 64 అంశాలపై చర్చలు జరుగుతాయని, ఆర్కిటెక్చర్, డెవలప్‌మెంట్ వంటి అంశాలపై ప్రధానంగా చర్చిస్తామని పేర్కొన్నారు. నూతనంగా నిర్మిస్తున్న అమరావతి రియల్టర్లుకి ఈ సదస్సు ఉపయోగపడుతుందని తెలిపారు. జెఎల్‌ఎల్ అనే మల్టీనేషనల్ కంపెనీ ఆంధ్రప్రదేశ్‌పై ఒక శ్వేత పత్రం విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరామని, 24న ప్రారంభమయ్యే సౌత్కాన్‌లో సీఎం చంద్రబాబు శ్వేత పత్రం విడుదల చేస్తారని చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టేందుకు ఉన్న అవకాశాలు శ్వేత పత్రంలో ఉంటాయన్నారు. ఈ సందర్భంగా సౌత్ కాన్–2024 బ్రోచర్‌ను క్రెడాయ్ ప్రతినిధులు ఆవిష్కరించారు. విలేకరుల సమావేశంలో క్రెడాయ్ నేషనల్ జాయింట్ సెక్రటరి బి.రాజా శ్రీనివాస్, ఏపీ ప్రెసిడెంట్ వై.వి.రమణారావు, ప్రధాన కార్యదర్శి బాయన శ్రీనివాసరావు, సౌత్‌కాన్ కన్వీనర్ డి.రాంబాబు, క్రెడాయ్ సభ్యులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

● ఇబ్రహీంపట్నం పీహెచ్ సీ వైద్యాధికారిని డాక్టర్ సయ్యద్ ఫర్హీన్



ఇబ్రహీంపట్నం,ఆగష్టు 8 (వార్తాప్రభ) : సీజనల్ వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు ఇబ్రహీంపట్నం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అధికారిని డాక్టర్ సయ్యద్ ఫర్హీన్. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సీజనల్ వ్యాధులు– తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ వర్షాకాలంలో దోమల వల్ల వ్యాపించే వ్యాధులు ప్రమాదకరంగా ఉంటాయని అన్నారు. నీరు నిలువ ఉన్నచోట దోమలు పెరిగి అవి మనుషులను కుట్టడం వలన డెంగ్యూ, మలేరియా, వంటి వ్యాధులు వచ్చే అవకాశం ఉందని అన్నారు. అందువల్ల వర్షాకాలంలో దోమల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఇంటి పరిసర ప్రాంతాల్లో ఎక్కడ మురుగునీరు నిలువ ఉండకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. అనారోగ్యమైన వెంటనే స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చికిత్స తీసుకోవాలని, సరైన సమయంలో చికిత్స తీసుకోవడం ద్వారా వ్యాధిని వెంటనే తగ్గించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు మరియు ఎం ఎల్ హెచ్ పి లు మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పర్యవేక్షణ సిబ్బంది పాల్గొన్నారు.

# నిట్ ర్యాంకర్ కు అభినందనలు తెలిపిన వైసిపి ప్రముఖులు



విస్సన్నపేట,ఆగష్టు 8 (వార్తాప్రభ) : స్థానిక గ్రామ సర్పంచ్ సాదుపాటి నాగమల్లేశ్వరి కోటేశ్వరావుల కుమారుడు యుగంధర్ (నిట్ సి ఎస్ సి కంప్యూటర్ 1450 ర్యాంకు) తాడేపల్లిగూడెం ఆంధ్ర ప్రదేశ్ (ఇంటర్మీడియట్ 880) సాధించటంతో తిరువూరు నియోజకవర్గ వైసిపి ఇన్చార్జ్ నల్లగట్ల స్వామిదాస్ సీనియర్ నాయకులు మద్ది రెడ్డి సూర్యనారాయణ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు భీమిరెడ్డి లోకేశ్వర రెడ్డి ఎంపీపీ పిఎం వనజాక్షి రాజేష్ తదితరులు అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ ఓలేటి దుర్గారావు గ్రామ వైస్ ప్రెసిడెంట్ మందపాటి సత్యనారాయణ రెడ్డి జిల్లా నాయకులు ప్రకాష్ పట్టణ వైసిపి అధ్యక్షులు ఎన్ వి కుటుంబరావు గ్రామపంచాయతీ ఈవో హరి కృష్ణ వార్డు మెంబర్లు స్నానం సత్యవతి నాగేంద్రం దంపతులు ఎల్ పవన్ వైసీపీ నాయకుడు రామవరపు శ్రీను దుర్గ ఏకే రావు తదితరులు తమ ఆశీస్సులు అందించారు

# ఘనంగా తల్లిపాల వారోత్సవాలు



కాకినాడ,ఆగష్టు 8 (వార్తాప్రభ) : ఐ.సి.డి,సెంటర్ ఫర్ వరల్డ్ సాలిడారిటీ,చైల్డ్ ఫండ్ వారి సంయుక్త ఆధ్వర్యంలో కాకినాడ అర్బన్ దుమ్ములపేట ప్రైమరీ హెల్త్ సెంటర్ నందు తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 30 మంది గర్భిణీ స్త్రీలు, బాలింతలు పాల్గొన్నారు. దుమ్ములపేట ఐ.సి. డి. ఎస్ సూపర్వైజర్ దయామణి, వైద్యాధికారి వినీల్,సెంటర్ ఫర్ వరల్డ్ సాలిడారిటీ ప్రోగ్రాం కో–ఆర్డినేటర్ స్వాతి ఈ కార్యక్రమం ని ఉద్దేశించి తల్లిపాలు ప్రాముఖ్యతను, గర్భిణీలు,బాలింతలు తీసుకోవలసిన జాగ్రత్తలు,పోష్టికాహారం గురించి వివరించారు.అనంతరం గర్భిణీ స్త్రీలకు సీమంతం చేసారు.అలాగే చంటి పిల్లలకి అన్న ప్రాసన చేసారు.ఈ కార్యక్రంలో సెంటర్ ఫర్ వరల్డ్ సాలిడారిటీ సిబ్బంది సుధా, ఉష, దుమ్ములపేట అంగన్వాడీ టీచర్స్,సచివాలయం సిబంది, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కోడూరు తాసిల్దార్ గా బాధ్యతలు స్వీకరించిన శ్రీను నాయక్



కోడూరు,ఆగష్టు 8 (వార్తాప్రభ) : కోడూరు మండల తాసిల్దార్ బాధ్యతలు చేపట్టిన శ్రీను నాయక్ ను కోడూరు మండల జనసేన పార్టీ నేతలు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో ఆయనకు బొకేలు అందజేసి,శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో మండల జనసేన పార్టీ అధ్యక్షులు మరే గంగయ్య ఉమ్మడి కృష్ణా జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి కొండవీటి సునీత, కోడూరు టౌన్ పార్టీ అధ్యక్షులు కోట రాంబాబు దివిసీమ లైన్స్ క్లబ్ చైర్మన్ పూత బోయన సీతారత్నం సాయి బాబు, తోట దామోదర్ రావు, టిడిపి నేత మాజీ డిసి వైస్ చైర్మన్ కాగిత రామారావు, చందు రామాంజనేయులు కోట వేణు తదితరులు పాల్గొన్నారు.

# మరుగుదొడ్ల యాప్ ను తొలగించడం హర్షనీయం

● డెమోక్రటిక్ పి.ఆర్.టి.యు అధ్యక్షుడు డి.శ్రీను......



విజయవాడ,ఆగష్టు 8 (వార్తాప్రభ) : గత కొన్ని సంవత్సరాలుగా. ఉపాధ్యాయులు ఆత్మ గౌరవ సమస్యగా భావిస్తున్న పాఠశాలలో మరుగుదొడ్ల ఫోటోలు తీసి అప్లోడ్ చేసే యాప్ ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నూతన ప్రభుత్వం రద్దు చేయడం పట్ల డెమొక్రటిక్ పిఆర్టియు ఆంధ్ర ప్రదేశ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు డాక్టర్ డి. శ్రీను, పి వెంకటేశ్వరరావు హర్షం వ్యక్తం చేస్తూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కి కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా చాలా సంవత్సరాల తరువాత. ఒకటవ తేదీనే జీతాలు చెల్లింపు పట్ల కూడా సంతోషాన్ని వ్యక్తం చేశారు.ఉపాధ్యాయులపై బోధనేతర పనుల ఒత్తిడిని తగ్గించి ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్యా బోధన జరిపేలా నూతన ప్రభుత్వం దిశా నిర్దేశం చేయాలని ఆయన కోరారు.

## గుడివాడ అభివృద్ధికి బృహత్తర ప్రణాళిక: ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

● విజయవాడలోని స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్ విద్యాలయ ప్రొఫెసర్లతో భేటీ.. ● గుడివాడ పట్టణ సుందరీకరణపై రూపొందించిన సర్వే నివేదికలను.. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించిన నిపుణులు





**గుడివాడ,ఆగష్టు 8 (వార్తాప్రభ) :** స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్ విద్యాలయ ప్రొఫెసర్లు.. మరియు నిపుణులతో విజయవాడలోని కళాశాలలో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము గురువారం భేటీ అయ్యారు. ఇటీవల ఆర్కిటెక్చర్ విద్యాలయ నిపుణులు గుడివాడలో నిర్వహించిన సర్వే నివేదికలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్.. మరియు గూగుల్ మ్యాప్స్ ద్వారా కళాశాల ప్రొఫెసర్లు మరియు నిపుణులు ఎమ్మెల్యే రాముకు సవివరంగా తెలియజేశారు. సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే రాము, మున్సిపల్ కమిషనర్ బాల సుబ్రహ్మణ్యం మరియు ఇతర అధికారులు పలు అంశాలపై ప్రొఫెసర్లతో మాట్లాడారు. ప్రధాన రహదారులతో పాటుగా అంతర్గత రహదారులు, పార్కులు, ప్రజా నివాసిత ప్రాంతాల అభివృద్ధికి తీసుకోవలసిన చర్యలు, సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ నిర్వహణ ఇలా అంశాల వారీగా కళాశాల ప్రొఫెసర్లు.. నిపుణులు గుడివాడ పట్టణ సుందరీకరణకు తీసుకోవలసిన చర్యలను దృశ్య రూపంలో వివరించారు. నేడు తాము సూచించిన పద్ధతుల్లో దేశంలో అనేక నగరాల రూపురేఖలు మారాయని.. ఇదే విధానాలను రాష్ట్రంలో పలు నగరాలు ఇప్పటికే ఆచరణలో పెట్టి నూరు శాతం ఫలితాలను సాధించే దిశగా వెళుతున్నాయని విద్యాలయ నిపుణులు పేర్కొన్నారు. సమావేశం అనంతరం ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ.. నేడు సమావేశంలో తెలుసుకున్న విషయాలు ద్వారా తనలో కొత్త ఆలోచనలు మొదలయ్యాయని.. ప్రజల భాగస్వామ్యంతో తప్పకుండా సుందరవంతమైన అభివృద్ధి చెందిన గుడివాడను రూపొందిస్తానన్నారు. వచ్చే వార్షిక ఏడాదిలో గుడివాడలో పెట్టుబడులు పెట్టేందుకు వివిధ ప్రాంతాల నుండి ఔత్సాహికులు వస్తారని.. వారు వచ్చే సమయానికి క్లీన్ అండ్ గ్రీన్ గుడివాడగా పట్టణాన్ని అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే రాము చెప్పారు. అందులో భాగంగా నిర్వహిస్తున్న ఐ లవ్ గుడివాడ ప్రాజెక్టులో ప్రజలందరూ భాగస్వాములు కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో మున్సిపల్ ఎం.ఈ. విజయదుర్గా, డి.ఈ. ప్రవీణ్, టిడిపి నాయకులు కామేపల్లి తులసీబాబు, పెద్దు శ్రీకాంత్.. ఆర్కిటెక్చర్ విద్యాలయ ప్రొఫెసర్లు, నిపుణులు, పలువురు మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు పాల్గొన్నారు.

## శాస్త్రోక్తంగా.. గణపతి నవరాత్ర మహోత్సవాల ఉత్సవ రాట ప్రతిష్ట..

● శ్రీ విఘ్నేశ్వర స్వామి వారి దేవస్థానం, గుడివాడలో సెప్టెంబర్ 7వ తేదీ నుండి 15వరకు జరగనున్న ఉత్సవాలు..




**గుడివాడ,ఆగష్టు 8 (వార్తాప్రభ) :** స్థానిక మెయిన్ రోడ్డులో వేంచేయున్న శ్రీ విఘ్నేశ్వర స్వామి వారి దేవస్థానంలో గణపతి నవరాత్రుల మహోత్సవాల ఉత్సవ ఉత్సవరాట ప్రతిష్ట పూజలు గురువారం ఉదయం శాస్త్రోక్తంగా జరిగాయి. దేవస్థాన ఈ.వో. ప్రసాద్ ఉత్సవ పీఠలపై కూర్చొని రాట ప్రతిష్ట పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ముహూర్త సమయమైన ఉదయం గం 9.31 నిమిషాలకు వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య నవరాత్రుల ఉత్సవరాటను ప్రతిష్టించారు. సెప్టెంబర్ నెల 7 తేదీ నుండి 15వ తేదీ వరకు దేవస్థానంలో గణపతి నవరాత్రి మహోత్సవాలు ప్రతియేటా మాదిరిగానే వైభవోపేతంగా జరుగుతాయని ఈ.వో ప్రసాద్ తెలియజేశారు. రాట ప్రతిష్ట పూజల్లో వేద పండితులు కపిలవాయి గోపాల శాస్త్రి సోదరులు, దేవాదయ శాఖ సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, ఉద్యోగి నారాయణ, పలువురు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## తలసేమియా బాధిత చిన్నారుల కొరకు రక్తదాన శిబిరం




**గుడివాడ,ఆగష్టు 8 (వార్తాప్రభ) :** తలసేమియా బాధిత చిన్నారుల కొరకు విజయవాడ సెంట్రల్ జి.ఎస్.టి. గుడివాడ రీజియన్ వారి ఆధ్వర్యంలో ఉచిత రక్త దాన శిభిరాన్ని గుడివాడ ఏరియా గవర్నమెంట్ హాస్పిటల్ వారి సహకారముతో స్థానిక అక్కినేని నాగేశ్వర రావు కళాశాలలో నిర్వహించారు. విజయవాడ సర్కిల్ జి.ఎస్.టి. డివిజన్ ఈ రోజు 54 కేంద్రాల్లో ఈ మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తుందని జి.ఎస్.టి. సూపరింటెండెంట్ ఎం.శ్రీకాంత్ తెలిపారు. ఈ రక్త దాన శిబిరములో కళాశాల విద్యార్థులు 15 మంది రక్తదానం చేశారు. ఒకరి రక్తదానం ముగ్గురికి ప్రాణదానంతో సమానమని కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ కె.ఎస్. అప్పారావు తెలిపారు. జన్యు పరమైన రక్త హీనత వ్యాధి గ్రస్తులైన తలసేమియా భాదితులకు రక్తం దొరకడం లేదని ఆరోగ్యవంతులైన యువత స్వచ్ఛందంగా రక్త దానం చేయాలని గుడివాడ ఏరియా గవర్నమెంట్ హాస్పిటల్ డాక్టర్ ఎన్.లారా తెలిపారు. ఈ కార్యక్రమములో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.జె.ఎస్. కుమార్, వైస్ ప్రిన్సిపాల్ బి.ఎస్.ఎస్.పద్మజ, కళాశాల పాలక వర్గ ప్రెసిడెంట్ యల్.ఆర్.కే. ప్రసాద్, ఎన్.ఎస్.ఎస్. కోఆర్డినేటర్ ఎం.జేసు బాబు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది ఎస్.సి.సి., ఎన్.ఎస్.ఎస్. విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మల్లికార్జున స్వామి దయతో ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించాలి : ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్



**జగద్గిరిగుట్ట, ఆగష్టు 8 (వార్తాప్రభ) :** జగద్గిరిగుట్ట పొలాల బస్తీలో నూతనంగా నిర్మించిన శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి గురువారం ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత చేకూరడంతో పాటు అష్టైశ్వర్యాలు సిద్దిస్తాయన్నారు. మల్లికార్జున స్వామి దయతో ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జగన్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, మహిళా అధ్యక్షురాలు ఇందిరాగౌడ్, సీనియర్ నాయకులు పాపులు గౌడ్, పాపిరెడ్డి, వెంకటేష్, మెట్ల శ్రీను, బ్రహ్మానంద చారి, ఆలయ కమిటీ అధ్యక్షులు సుజిత్ కుమార్ జెనా, ఉపాధ్యక్షులు ఈ. రాజేష్, కార్యదర్శి బండి రాములు, సలహాదారులు సత్యనారాయణ, ఉప్పల సుధాకర్, ఈ. రాములు, రామానంత్ సావాని, సంయుక్త కార్యదర్శి బత్తుల భాస్కర్, కోశాధికారి దినేష్ సావాని, సభ్యులు కిషన్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే అరికెపూడి గాంధీని కలిసిన శీర్ల కుమార్ యాదవ్



**కూకట్ పల్లి,ఆగష్టు 8 (వార్తాప్రభ) :** శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ నీ గురువారం వివేకానంద నగర్ లోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించి పూల బొకే అందజేసిన హనుమన్ నగర్ కంటెస్టెడ్ అధ్యక్షుడు,సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు శీర్ల కుమార్ యాదవ్. ఈ సందర్భంగా కుమార్ యాదవ్ మాట్లాడుతూ హనుమాన్ నగర్ రోడ్ నెంబర్ 5 లో సిసి రోడ్డు పనులు పెండింగ్లో ఉండడంతో ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే కాంట్రాక్టర్ తో మాట్లాడి త్వరగా పనులు పూర్తి చేయాలని ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎల్లం నాయుడు తదితరులు ఉన్నారు.

## టాటా క్యాన్సర్ కేర్ ఫౌండేషన్, ఎస్విసిఈ కళాశాల ఆధ్వర్యంలో విద్యార్థులకు క్యాన్సర్ పట్ల అవగాహన



**తిరుపతి,ఆగష్టు 8 (వార్తాప్రభ) :** టాటా క్యాన్సర్ కేర్ ఫౌండేషన్ కు చెందిన తిరుపతిలోని శ్రీ వెంకటేశ్వర ఇనిస్టిట్యూట్ ఆఫ్ క్యాన్సర్ కేర్ అడ్వాన్స్డ్ రీసెర్చ్ కేంద్రం, కరకంబాడి రోడ్డులో గల శ్రీ వెంకటేశ్వర కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కళాశాల ఎంబీఏ విభాగం మరియు ఎస్ వి కళాశాలల మహిళా సాధికారిక విభాగం సంయుక్తంగా గురువారం 'సర్వికల్ క్యాన్సర్, సంబంధిత వ్యాక్సిన్, పొగాకు సమస్యలు' అంశంపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. శ్రీ వెంకటేశ్వర ఇనిస్టిట్యూట్ ఆఫ్ క్యాన్సర్ కేర్ అడ్వాన్స్డ్ రీసెర్చ్ కేంద్రం వైద్యులు డాక్టర్ పి. నాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ గర్భాశయ క్యాన్సర్, హ్యూమన్ పాపిల్లోమా వైరస్ వ్యాక్సిన్ మరియు పొగాకు వాడకం వల్ల కలిగే ప్రమాదాలపై సమగ్ర అవగాహన కల్పించారు. కీలకమైన ఆరోగ్య విషయాల గురించి యువకులలో అవగాహన కల్పించడం, చైతన్యాన్ని పెంపొందించడం లక్ష్యంగా సమగ్ర సమాచారాన్ని విద్యార్థులకు వివరించారు. ముందస్తు టీకా ప్రాముఖ్యత, పొగాకు వినియోగం వ్యతిరేక నివారణ చర్యలు గురించి డాక్టర్ పి. నాగేశ్వర్ రెడ్డి ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఈ ఆరోగ్య సమస్యల ప్రమాదాల గురించి తెలుసుకోవడం ద్వారా ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవరచుకోవాలంటూ వారు విద్యార్థులను ప్రోత్సహించారు.చికిత్స కంటే నివారణ ఉత్తమం అని వ్యాఖ్యానించిన కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్ సుధాకర్ రెడ్డి గర్భాశయ క్యాన్సర్, పొగాకు ప్రమాదాల గురించి యువతకు అవగాహన కల్పించేందుకు ఎస్ వి ఐ సి సి ఎ ఆర్ మిషన్ చేపట్టిన కార్యక్రమంలో భాగస్వామ్యులు కావడం పట్ల తాము గర్విస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంబీఏ విభాగాధిపతి డాక్టర్ ఎం. నీరజ ,మహిళా సాధికారత సెల్ కోఆర్డినేటర్ రేణుక ,బీటెక్ ,ఎంటెక్ విద్యార్థిని విద్యార్థులు అధ్యాపకులు పాల్గొన్నారు.

## లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు కంటి పరీక్షలు



**కంకిపాడు,ఆగష్టు 8 (వార్తాప్రభ) :** మండల కేంద్రమైన కంకిపాడులో లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మ్యాక్సీవిజన్ ఐ హాస్పిటల్ వారి సహకారంతో ఎస్ ఎస్ ప్రజ్ఞ పాఠశాలలోని విద్యార్థులకు ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని లైన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ లైన్ గద్దె శేషగిరి ప్రారంభించారు. పాఠశాల లోని సుమారు 400 మంది విద్యార్థిని విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించి దృష్టిలోపం ఉన్న పిల్లలకు దాత బొట్ల వెంకటరమణ రెడ్డి జ్ఞాపకార్థం వారి అమ్మాయి సిహెచ్ గౌతమి అందజేసిన కళ్ళజోలను పంపిణీ చేశారు. జిల్లా లైన్స్ క్లబ్ ప్రతినిధులు బండి జ్యోతి, ఎండి. ఇస్మాయిల్, మద్దుల గోవిందు రావు, బండి నాంచారయ్య, మండల లైన్స్ క్లబ్ ప్రతినిధులు వి శివరామకృష్ణ, యం యుగంధర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఏకగ్రీవమైన పేరెంట్స్ కమిటీ ఎన్నికలు



**పొదలకూరు,ఆగష్టు 8 (వార్తాప్రభ) :** జరుగుతున్న విద్యా సంవత్సరానికి సంబంధించి ఆల్తుర్తి ఎంపిపి స్కూల్ లో విద్యా కమిటీ చైర్మన్ ఎన్నికలు గురువారం సజావుగా జరిగాయి. విద్యారుల తల్లి తండ్రులు కలిసి కమిటీ చైర్మన్ గా సూరి రాజేశ్వరి వైస్ చైర్మన్ అంకులయ్య ను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు.ఈ సంధ్భంగా వారు మాట్లాడుతూ తమపై నమ్మకంతో ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు.స్కూల్ అభివృద్ధికి ఉపాధ్యాయులు స్థానిక తేదేపా నాయకులతో కలిసి పని చేస్తానని చెప్పారు.ఈ సందర్భంగా పలువురు తల్లి తండ్రులు వారికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు కాంతారావు ఉపాధ్యాయురాలు శ్రీహరి మరియు ఆల్తుర్తి టిడిపి నాయకులు అట్ల దయాకర్ రెడ్డి దాచేపల్లి సుబ్బారావు పర్చూరు దశయ్య కొల్లిబోయిన శ్రీనయ్య నక్కల ప్రదీప్ మేక బోయిన హజరత్ తదితరులు పాల్గొన్నారు.

## తహశీల్దారు ను కలిసిన మండల బిజెపి నాయకులు



**చేజర్ల,ఆగష్టు 8 (వార్తాప్రభ) :** మండల భారతీయ జనతా పార్టీ నాయకులు గురువారం చేజర్ల తహసిల్దార్ ను కలిశారు. ఇటీవల నూతన బాధ్యతలు చేపట్టిన చేజర్ల తాసిల్దార్ ఏవి రమణరావును మర్యాద పూర్వకంగా కలిసి శాలువాలు కప్పి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ నాయకులు ప్రజలు ఇబ్బంది పడు తున్న పలు రెవెన్యూ సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు.ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు కుంకు బాలయ్య నాయుడు బత్తల కృష్ణయ్య కామంచి భద్రయ్య తెల్లపాటి వెంకట రామానాయుడు కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్కే కాలేజ్ కాలేజీలో మెగా రక్తదాన శిబిరం



**ఇబ్రహీంపట్నం, ఆగష్టు 8 (వార్తాప్రభ) :** మండల పరిధిలోని ఆర్కె ఇంజనీరింగ్ కళాశాలలో సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఇన్ డైరెక్ట్ టాక్సెస్ అండ్ కస్టమ్స్ ఆఫీస్ ఆఫ్ ది కమిషనర్ ఆఫ్ సెంట్రల్ టాక్స్ సి జి ఎస్ టి కమిషనరేట్ గుంటూరు వారి ఆధ్వర్యంలో మెగా బ్లడ్ డొనేషన్ క్యాంప్ నిర్వహించారు. కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు ఈ రక్త దాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే రామకృష్ణ మాట్లాడుతూ రక్తదానం అనేది ప్రాణదానంతో సమానమని ప్రతి వ్యక్తి ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయవచ్చని అలా చేయడం వల్ల మనిషి చాలా ఉత్సాహంగా ఆరోగ్యవంతంగా ఉంటారని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాన్ని నిర్వహించడానికి సహకరించిన కళాశాల యాజమాన్యం ఎం ఎం కొండయ్య, కళాశాల సెక్రెటరీ డాక్టర్ మహేంద్రనాథ్ కృతజ్ఞతలు తెలిపారు. సుమారుగా 62 మంది విద్యార్థులు మరియు అధ్యాపకులు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ రాజు, డాక్టర్లు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్యం & ఘన వ్యర్థ పదార్థాల నిర్వహణపై శిక్షణ

**కంకిపాడు,ఆగష్టు 8 (వార్తాప్రభ) :** మండల కేంద్రమైన కంకిపాడు లోని మండల పరిషత్ కార్యాలయంలో గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న శిక్షణా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా పరిషత్ కార్య నిర్వహణ అధికారి ఆనంద్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో పెద్ద సమస్యగా ఉన్నటువంటి పారిశుద్ధ్యము, ఘన వ్యర్థ పదార్థాల నిర్వహణ పై అవగాహన పెంచుకొని గ్రామాల్లో అవలంబించే విధంగా కృషి చేయాలని సూచించారు. వీధి దీపాలు మరియు గ్రామాల్లో ఎదుర్కొంటున్న వివిధ సమస్యలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఈవో ఆర్. డి మైథిలి,మండల కార్యనిర్వహణ అధికారి భాస్కర్, వివిధ గ్రామల పంచాయతీల సర్పంచులు పంచాయితీ గ్రేడ్ 1 మరియు గ్రేడ్ 5 కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## లింగారెడ్డి పాలెం జడ్పీహై స్కూల్ చైర్మన్ గా కడవకొల్లు హరికృష్ణ



**కోడూరు,ఆగష్టు 8 (వార్తాప్రభ) :** కోడూరు మండలం లింగారెడ్డి పాలెం జడ్ పీ హైస్కూల్ ఎస్ఎంసీ అధ్యక్షులుగా కడవకొల్లు హరికృష్ణ ఎన్నికయ్యారు. వైస్ చైర్మన్ గా అద్దంకి యమునా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కోడూరు నాగరత్నకుమారి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కృష్ణానది పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి





**కంకిపాడు,ఆగష్టు 8 (వార్తాప్రభ) :** కృష్ణానది పరివాహక ప్రాంత ప్రజలు వరద ఉధృతంగా ఉండటం వల్ల అప్రమత్తంగా ఉండాలని కంకిపాడు మండల తాహసిల్దార్ వి. భవనన్నారాయణ అన్నారు. మండలం లోని మద్దూరు గ్రామంలోని కృష్ణానది వరద నీరు ప్రవాహ ఉధృతను తాహసిల్దార్ మరియు రెవెన్యూ సిబ్బంది, గ్రామ సర్పంచ్ పరిశీలించారు. ఈ సందర్భంగా తాహసిల్దార్ మాట్లాడుతూ ప్రస్తుతం పులిచింతల ప్రాజెక్టు డ్యాం నుంచి సుమారు లక్షల సూచిక పైబడి నీటిని విడుదల చేయడం వలన. బ్యారేజ్ దిగువ నది పరివాహక ప్రాంత గ్రామాల ప్రజలను అప్రమత్తం చేస్తున్నట్లు తెలిపారు. దీనిలో భాగంగా హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి నది పరివాహక ప్రాంతానికి ఎవరు వెళ్లకూడదని, చేపల వేటకు వెళ్లేవాళ్లు పశువులు కాపర్లు, రైతులు న్నది ప్రాంగణం వద్దకు రాకూడదని తెలియజేసినట్లు తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా 24 గంటలు పర్యవేక్షణకు రెవెన్యూ సిబ్బంది నియమించినట్లు పేర్కొన్నారు. కృష్ణానది ఒడ్డున ఉన్న శివాలయం వరద ఉధృతి ప్రవాహంతో నీట మునిగింది. అక్కడ పూజలు నిర్వహించే పూజారిని సురక్షిత ప్రాంతానికి తరలించారు.

## కొండపల్లిలో వెల్లివిరిసిన మత సామరస్యం

● ఇటు జెండా చెట్టు ఆవిష్కరణ... అటు సాయిబాబా గుడికి శంకుస్థాపన



**ఇబ్రహీంపట్నం,ఆగష్టు 8 (వార్తాప్రభ) :** కొండపల్లి పట్టణం మత సామరస్యానికి వేదిక నిలిచి తన ప్రాముఖ్యతను చాటుకుంది. స్థానిక బీ కాలనీ (ఎన్టీఆర్) సెంటర్ లోని ఈఎస్ఐ ఆసుపత్రి పక్కన ముస్లిం సోదరులు గురువారం జెండా చెట్టు ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. పక్కనే షిర్డీ సాయినాథుని గుడి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అన్న ప్రసాదాలు వితరణ గావించారు. రెండు కార్యక్రమాలను హిందువులు, ముస్లింలు అందరూ కలిసి సోదర భావంతో నిర్వహించుకోవడం విశేషం. ఈ కార్యక్రమానికి పలువురు రాజకీయ పార్టీల నాయకులు హాజరయ్యారు. సూఫీ మత గురువు అల్తాఫ్ బాబా అన్నదానం చేశారు. కులమతాలకు అతీతంగా ప్రజలు పాల్గొన్నారు.

## జాబ్ మేళా ను నిరుద్యోగులు అందరూ సద్వినియోగం చేసుకోవాలి

● విజయవాడ పశ్చిమ ఎన్డీయే కూటమి ఎమ్మెల్యే సుజనా చౌదరి పిలుపు



**విజయవాడ పశ్చిమ,ఆగష్టు 8 (వార్తాప్రభ) :** నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలను కల్పించేందుకు ఈనెల 10వ తేదీన శనివారం పశ్చిమ నియోజకవర్గ ఎన్డీయే కార్యాలయంలో జాబ్ మేళాను నిర్వహిస్తున్నామని , నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు యలమంచిలి సత్యనారాయణ (సుజనా చౌదరి) పిలుపునిచ్చారు. ఈ జాబ్ మేళా ద్వారా 3000 మంది నిరుద్యోగులకు వివిధ కంపెనీల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు తెలిపారు. మరిన్ని వివరములకు 7032399488, 6281103122 అనె నెంబర్లని సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు.

## కార్మిక పరిషత్ రాష్ట్రంలో చేరికలు



**ఇబ్రహీంపట్నం,ఆగష్టు 8 (వార్తాప్రభ) :** ఇబ్రహీంపట్నం ఆర్టీసీ డిపోలో వివిధ యూనియన్ నుంచి నాయకులు,కార్మికులు గురువారం నాడు కార్మిక పరిషత్ లో చేరారు. కార్మిక పరిషత్ రాష్ట్ర నాయకులు వారిని సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ యూనియన్ యొక్క ఆశయాలు,సిద్ధాంతాలు, మరియు పని విధానం కు ఆకర్షితులై 20 మంది కార్మిక పరిషత్ చేరినట్లు ఈ కార్యక్రమంలో కార్మిక పరిషత్ రాష్ట్ర నాయకులు వైయస్ శ్రీనివాసరావు,శేషగిరి రావు,రమేష్ ,ప్రభాకర్ రావు,జయప్రకాష్ రావు, బి కె రావు,శంకర, దాదాసాహెబ్ పాల్గొన్నారు.

## ప్రజల అప్రమత్తంగా ఉండాలి- తాహసిల్దార్ నాగరాజు



**జగ్గయ్యపేట,ఆగష్టు 8 (వార్తాప్రభ) :** మండల పరిధిలోని గ్రామాలకి హెచ్చరిక కృష్ణానదికి పెద్ద ఎత్తున వరద ప్రవాహం రావడంతో జగ్గయ్యపేట ప్రాంతంలోని కృష్ణానది పరివాహక ప్రాంతంగా ఉన్న గ్రామాలలో తాహసిల్దార్ నాగరాజు ఆధ్వర్యంలో ప్రత్యేక చర్యలు చేపట్టారు. ముక్తేశ్వరపురం రావిరాల, వేదాద్రి గ్రామాల ఒడ్డుప్రాంతాల వద్ద రెవెన్యూ సిబ్బందిని నియమించారు. అదేవిధంగా వేదాద్రి, ముక్తేశ్వరపురం గ్రామాల వద్ద పడవలను వేయకుండా నిలిపివేసి, ప్రజల రాకపోకలను కూడా నిషేధిస్తూ ప్రత్యేక హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారు. కృష్ణానదికి పెద్దఎత్తున నీటి ప్రవాహం ఉన్నందున ప్రజలు ఎవరు అటువైపు వెళ్లకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వీఆర్వోలను ఆదేశించారు. సమీప గ్రామాల వద్ద పోలీస్ సిబ్బందిని కూడా ఏర్పాటు చేసినట్లు తాహసిల్దార్ నాగరాజు తెలిపారు. వారితోపాటు రెవిన్యూ ఇన్స్పెక్టర్,రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



గుడివాడ రూరల్ (మండల) లోని బొమ్ములూరు గ్రామంలో స్కూల్ పేరెంట్స్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. మీటింగ్ కి విద్యార్థుల తల్లిదండ్రులు అందరూ హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన స్కూల్ పేరెంట్స్ కమిటీ ఎన్నికల్లో ఛైర్మన్ గా ఊసల రమేష్ (టిడిపి నవీన్), వైస్ ఛైర్మన్ గా గొలమందల సీత లు గెలుపొందినారు. గెలుపొందిన నవీన్‌కు తూర్పుకృష్ణా డెల్టా ప్రాజెక్ట్ కమిటీ మాజీ ఛైర్మన్ గుత్తా శివరామకృష్ణ (చంటి) మిఠాయిలు తినిపించి, ప్రత్యేకంగా శుభాభినందనలు తెలిపారు. గుత్తా చంటి మాట్లాడుతూ విద్యార్థుల కోసం ప్రభుత్వాలు ఎన్నో సౌకర్యాలు కల్పిస్తున్నాయి.. విద్యార్థులు బాధ్యత ఉపాధ్యాయులకు ఎంత ఉందో తల్లిదండ్రులకు అంతే ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

–గుడివాడ,ఆగష్టు 8 (వార్తాప్రభ) :

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188

# ప్రశాంతంగా ముగిసిన పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికలు




**గోనెగండ్ల,ఆగష్టు 8 (వార్తాప్రభ) :** గురువారం నాడు గోనెగండ్లలోని మోడల్ స్కూల్లో పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి.చైర్మన్ గా విలేఖరి గౌస్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా గౌస్ మాట్లాడుతూ ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బి.వి.జయ నాగేశ్వర్ రెడ్డి సహకారంతో మోడల్ స్కూల్ అభివృద్ధికి తన సర్వశక్తులు కృషి చేస్తానని తెలిపారు. అలాగే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చైర్మన్ గా రాంపురం రంజాన్, వైస్ చైర్మన్ గా ఎన్.వి. జానకి ని ఎన్నుకోవడం జరిగింది. అలాగే కుర్వ పేట స్కూల్ చైర్మన్ గా పులకుర్తి సురేష్, వైస్ చైర్మన్ గా ఎన్.వి. ఉరుకుందమ్మను ఎన్నుకోవడం జరిగింది.గోనెగండ్ల మండల వ్యాప్తంగా పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి.ఈ ఎన్నికలలో విద్యార్థుల తల్లిదండ్రులు,టిడిపి నేతలు,పాత్రికేయులు, తదితరులు పాల్గొన్నారు

# ఏసి రూముల సార్లు... మీకు జీతాలు ఎందుకు!!

- పన్నులు చెల్లించే ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సిందేనా?
- మనులడిగారా? మాణిక్యాలు అడిగారా?... వీధి ధీపాలే కదా!!
- కన్నూరి సతీష్ కుమార్, 20వ డివిజన్ కార్పొరేటర్



**పెద్దపల్లి/ రామగుండం,ఆగష్టు 8 (వార్తాప్రభ) :** ఏసి రూముల సార్లు... మీకు జీతాలు ఎందుకు అని తీవ్రస్థాయిలో రామగుండం నగరపాలక సంస్థ అధికారులపై విరుచుకుపడ్డారు 20వ డివిజన్ కార్పొరేటర్ కన్నూరి సతీష్ కుమార్. ఈ మేరకు మీడియాతో డివిజన్ సమస్యలను తెలిపారు. పన్నులు చెల్లించే ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సిందేనా? అని ప్రశ్నించారు. మనులడిగారా? మాణిక్యాలు అడిగారా?... వీధి ధీపాలే కదా అని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నిసార్లు మొరపెట్టుకున్న, విజ్ఞప్తి పత్రాలు ఇచ్చిన కనీస స్పందన లేకుండా రామగుండం డివిజన్లోని అంధకార సమస్యను పరిష్కరించడం లేదని స్ట్రీట్ లైట్స్ ఏర్పాటు చేయడం లేదని వర్షాకాలం నేపథ్యంలో ప్రమాదాలు జరిగితే ఎవరు బాధ్యులు అని ప్రశ్నించారు. ఇప్పటికైనా సంబంధిత సమస్యపై స్పందించి వీలైనంత త్వరగా స్ట్రీట్ లైట్స్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు కార్పొరేటర్.

# నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పన దిశగా యోచన చేయాలి: కలెక్టరు మహేష్



**అమలాపురం,ఆగష్టు 8 (వార్తాప్రభ) :** జిల్లా నైపుణ్య కమిటీ అధికారులు స్థానికంగా లభించే కొబ్బరి,ఆక్వా ముడి ఉత్పత్తులను విలువ ఆధారితంగా మార్చే రంగంలో స్థానిక నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పన దిశగా యోచన చేయాలని జిల్లా కలెక్టరు ఆర్.మహేష్ కుమార్ సూచించారు.కలెక్టరేట్లో జిల్లా నైపుణ్య కమిటీ సమావేశం,జిల్లా కలెక్టరు కమిటీ చైర్మన్ ఆర్.మహేష్ కుమార్ అధ్యక్షతన కమిటీ సభ్యులతో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తూ దూర ప్రాంతాలకు పంపడంతో నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,అవిధంగా కాకుండా స్థానికంగా లభించే ముడి సరుకు ఆధారంగా విలువ ఆధారిత రంగాలలో నైపుణ్యత పెంపొందించే దిశగా స్కిల్ డెవలప్మెంట్ కేంద్రాల ద్వారా శిక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. జిల్లాలో మండల వారీగా 18-45 మధ్య వయసు గల నిరుద్యోగ యువతను గుర్తించి స్థానికంగా లభించే ముడిసరుకు ఆధారంగా వివిధ రకాల శిక్షణలను ఇస్తూ నైపుణ్యాలు పెంపొందించి యూనిట్లు రాయితీపై మంజూరు చేస్తూ నిరుద్యోగ యువత తమ కాళ్లపై తాము నిలబడే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. వివిధ రకాల యూనిట్లు వివరాలు వాటిలో ఉత్పాదకత పెంచడానికి లేదా కొత్త యూనిట్లు స్థాపనకు గల అవకా శాలపై ఒక నివేదికను ఈ నెల 22వ తేదీ సమావేశం నాటికి సిద్ధం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధి కల్పనాధికారి ఈ వసంతలక్ష్మి జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి లోకమాన్,వికాస పథక సంచాలకులు కె.లచ్చరావు,జిల్లా విద్యాశాఖ అధికారి ఎం కమల కుమారి,డిఆర్డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ వి. శివశంకర్ ప్రసాద్,జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ వర్మ ,జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ పీకే పీ.ప్రసాద్,జిల్లా వికాస మేనేజర్ జి.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ పార్టీ బలోపేతంపై ప్రణాళికలు!!

- స్థానిక సంస్థల ఎన్నికల్లో వ్యూహాలపై సుదీర్ఘ చర్చ
- హైదరాబాదులో రాష్ట్ర ప్రధాన కార్యదర్శితో రౌండ్ టేబుల్ సమావేశం
- సోమారపు లావణ్య, రామగుండం బిజెపి మహిళా నేత



**పెద్దపల్లి/ గోదావరిఖని,ఆగష్టు 8 (వార్తాప్రభ) :** తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ పార్టీ మరింత బలోపేతంపై ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు అలాగే స్థానిక సంస్థల ఎన్నికల్లో అనుసరించే వ్యూహాలపై సుదీర్ఘ చర్చ ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి "దుగ్యాల ప్రదీప్ కుమార్"తో కలిసి రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేసి చర్చించినట్లు వివరాలను తెలిపారు రామగుండం బిజెపి మహిళా నేత సోమారపు లావణ్య. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ....రానున్న స్థానిక ఎన్నికలలో బిజెపి అఖండ విజయం సాధించి మోడీ నాయకత్వాన్ని ప్రజలందరూ బలపరుస్తారని ప్రగాఢ విశ్వాసం వ్యక్తం చేశారు. సమావేశంలో బిజెపి నాయకులు శివాజీ, రవీందర్, ప్రవీణ్, శివరాం, సురేష్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# ఉత్కంఠ భరితంగా సాగిన పాఠశాల ఎస్ఎంసి ఎన్నిక



**సంగం,ఆగష్టు 8 (వార్తాప్రభ) :** శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరుజిల్లా సంగం మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ ఎన్నికలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. పాఠశాలల్లో హెడ్మాస్టర్లు తల్లిదండ్రులైన ఓటర్ల చే ఆయా తరగతి గదిలో సభ్యుల ఎన్నిక నిర్వహించారు. తరగతి గది లో చేతులెత్తే పద్ధతి ద్వారా సభ్యుల ఎన్నికను నియమ నిబంధనలతో పగడ్బందీగా నిర్వహించారు. మండల పరిధిలోని గాంధీజన సంఘం జెడ్పీ హై స్కూల్ లో ఎస్ఎంసి ఎన్నికల్లో ఇరు వర్గాల మధ్య స్వల్ప ఘర్షణ జరిగింది. వెంటనే సమాచారం అందుకున్న ఎస్సై నాగార్జున రెడ్డి ఆ పాఠశాల వద్దకు చేరుకొని ఇరు వర్గాల వారిని చెదరగొట్టి.. ఎన్నికను ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకున్నారు. సభ్యుల ఎన్నిక అనంతరం చైర్మన్, వైస్ చైర్మన్లు ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారిని హెడ్మాస్టర్లు శాలువాతో సన్మానించారు. సంగం మండల కేంద్రంలోని జీబీకేఆర్ జెడ్పీ హై స్కూల్ లో చైర్మన్ గా మంచికలపాటి మోహన్ ఎన్నికయ్యారు. ఎన్నికలను ఎంఈఓ 1, 2 లు జానకి రామ్, మల్లయ్య లు పర్యవేక్షించారు.

# జడ్పీ ఎంపిపి విద్యాకమిటీల ఎన్నిక ఏకగ్రీవం



**చేజర్ల ఆగష్టు 8 (వార్తాప్రభ) :** మండల కేంద్రంలోని జడ్పీ హైస్కూల్ మరియు గ్రామంలోని మూడు ఎంపిపి స్కూల్స్ నందు గురువారం జరిగిన విద్యాకమిటీ ఎన్నికలో అన్ని స్కూల్ ల చైర్మెన్ లు వైస్ చైర్మెన్లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మండల టీడీపీ అధ్యక్షులు రావి లక్ష్మీ నరసారెడ్డి మరియు బూదల్ల వీరరాఘవరెడ్డి తెలుగుయువత నాయకులు రావి ప్రసాద్ రెడ్డి రావి కృష్ణారెడ్డి అరవ గోపి రెడ్డి షేక్ దావుద్ మరియు కమిటీ సభ్యులు బోధన భోదనేతర సిబ్బంది విద్యార్థుల తల్లితండ్రులు పాల్గొన్నారు.

# పేకాట శిబిరంపై మెరుపు దాడి చేసిన డిఎస్పి!!!

- భారీగా నగదు స్వాధీనం
- నగరంలో పలువురు ప్రముఖుల అరెస్ట్

**మచిలీపట్నం,ఆగష్టు 8 (వార్తాప్రభ) :** దాదాపు కొన్ని రోజుల నుంచి గుట్టు చప్పుడు కాకుండా పేకాట నిర్వహిస్తున్న పేకాట రాయుళ్లపై మెరుపు దాడి మచిలీపట్నం గురువారం చిలకలపూడి పోలీస్ స్టేషన్ పరిధిలో భారీ పేకాట పై మెరుపు దాడి చేసిన నగర డి.ఎస్.పి అబ్దుల్ సుభాన్. రాబడిన సమాచారం మేరకు నారాయణపురంకు చెందిన ఆర్టీసీలో ఉద్యోగ విరమణ చేసిన వెంకటేశ్వరరావు తన గృహములో పేకాట నిర్వహిస్తున్నాడని సమాచారం రావటంతో పేకాట నిర్వహిస్తున్న గృహము పై దాడి చేసిరని నగర డిఎస్పి తెలిపారు. ఈ దాడిలో కొన్ని రోజులుగా పేకాట ఆడుతున్న పేకాటరాయుళ్లను 11 మంది అరెస్టు చేశారు. పేకాట ఆడుతున్న వారిలో నగరానికి చెందిన పలువురు బిగ్ షాట్స్ ఉన్నారు. వారి వద్ద నుండి 47500 రూపాయలు నగదు,09 బైకులు,11 సెల్ ఫోన్స్ స్వాధీనం చేసుకున్నామని డి.ఎస్.పి అన్నారు. కాగా నారాయణపురం పేకాట ఆడుతున్నవారు డబ్బును కాయిన్స్ రూపంలో మార్చుకొని ఆట ముగిసిన తర్వాత ఆ కాయిన్స్ ను డబ్బు రూపంలో మార్చుకుంటున్నారు. ఈ పేకాటలో దొరికిన కాయిన్స్ దాదాపు 5 లక్షల రూపాయలు డబ్బుకు సమానమని తెలుస్తోంది. అయితే గత 60 రోజుల నుంచి గుట్టు చప్పుడు కాకుండా కాయిన్స్ పద్ధతిలో పగలు, రాత్రి తేడా లేకుండా పేకాట నిర్వహిస్తున్నారని, కేవలం పేకాట కోసమే గృహమును క్లబ్ గా మార్చారని పేకాట నిర్వాహకులు రోజుకు పదివేల రూపాయలు బంకిని కింద అద్దె చెల్లిస్తున్నారని స్థానికులు వాపోతున్నారు.

# జవహర్ నవోదయలో లుంబిని విద్యార్థి ప్రతిభ



**చేజర్ల,ఆగష్టు 8 (వార్తాప్రభ) :** జవహర్ నవోదయ విద్యాలయ సమితి 6వ తరగతి 2024- 2025 సంవత్సరానికి గాను ఎంట్రన్స్ టెస్ట్ లో చేజర్ల మండల లుంబిని విద్యాలయ విద్యార్థి కె.యశ్వంత్ సీటు సాధించడం జరిగిందని పాఠశాల కరస్పాండెంట్ బి రమేష్ తెలిపారు.మా విద్యార్థులు ఏ కాంపిటేటివ్ పరీక్షలనైనా తట్టుకునే విధంగా వాటిలో సీటు సాధించే విధంగా బోధిస్తున్న మా ఉపాధ్యాయులకు అభినందనలు తెలిపామని తెలిపారు అలాగే మండలంలో కాంపిటేటివ్ ఎగ్జామ్స్ లలో పోటీపడి ఇటీవల అనేక ర్యాంకులు సీట్లు సాధించిన ఘనత మా పాఠశాలకు దక్కడం నాకు చాలా ఆనందంగా ఉందని తెలిపారు.తల్లిదండ్రులు మాపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని అందుకు నిదర్శనమే ఈ ఫలితాలు అని వారు పేర్కొన్నారు.కార్పొరేట్ తో దీటుగా విద్యను బోధిస్తున్నామని తెలిపారు.

# చిరమన జడ్పీహెచ్ లో విద్యా కమిటీ చైర్మన్ ఏకగ్రీవ ఎన్నిక



**అనుమసముద్రం పేట,ఆగష్టు 8 (వార్తాప్రభ) :** మండలంలోని చిరమన గ్రామం కంచర్ల శేషయ్య నాయుడు మెమోరియల్ జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన విద్యా కమిటీ చైర్మన్ ఎన్నికల నియామకం ఏకగ్రీవం అయ్యాయి.రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి సూచనలతో తెలుగుదేశం పార్టీ నాయకులు కంచర్ల శ్రీధర్ నాయుడు విద్యార్థుల తల్లి దండ్రులతో మాట్లాడి విద్యా కమిటీ చైర్మన్ లను ఏకగ్రీవం చేశారు.జిల్లా పరిషత్ పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ కంచర్ల శ్రీధర్ నాయుడు వైస్ చైర్మన్ నరమల రాధమ్మ ఆయా పాఠశాల విద్యార్థులు తల్లిదండ్రులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# వెలగని వీధిలైట్లు



**జగ్గయ్యపేట ఆగష్టు 8 (వార్తాప్రభ) :** పట్టణ పరిధిలోని డిపో సెంటర్ లో ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ వద్ద నుండి గాంధీ బొమ్మ సెంటర్ వరకు వెళ్లే మెయిన్ రోడ్ లో పది రోజుల పైన నుండి వీధిలైట్లు వెలగకపోయినా మున్సిపల్ సిబ్బంది పట్టించుకోవడంలేదని పాదాచారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ మెయిన్ రోడ్డు నుండి డిపో సెంటర్ నుండి కాకాని నగర్, డాంగే నగర్, యానాది కాలనిలకు ప్రజలు వస్తూ వెళ్తూ ఉంటారు. అసలే పట్టణ పరిధిలో దొంగల సంచారం అధికంగా ఉన్నందున మున్సిపల్ అధికారులు స్పందించి వీధిలైట్లు రిపేరు చేయాలని ప్రజలు కోరుతున్నారు. అసలు కొసమెరుపు ఏమిటంటే ఇదే ప్రాంతంలో ట్రాఫిక్ పోలీస్ స్టేషన్, రెండు సచివాలయాలు ఉన్నాయి. ప్రభుత్వ కార్యాలయాలు ఉన్న రోడ్లో వీధిలైట్లు వెలగకపోతే. సాధారణ ప్రజానీకం పరిస్థితి ఏంటని ప్రజలు విమర్శలు చేస్తున్నారు.

# చెరువును తలపిస్తున్న కాలనీ




**వత్సవాయి,ఆగష్టు 8 (వార్తాప్రభ) :** వత్సవాయి గ్రామంలోని ఓ కాలనీ చెరువును తలపిస్తుంది. ఈ ప్రాంతంలోని మురుగునీరు చెరువులోకి ప్రవహించేలా గతంలో ఉన్న కాలువను కొందరు ఆక్రమించి నిర్మాణాలు చేపట్టడం వల్ల చెరువులోకి వెళ్లాల్సిన మురుగు నీరు ఖాళీ స్థలాల్లోకి చేరుతుంది. దీంతో చిన్నపాటి వర్షానికే కాలనీలోని ఇల్లు చెరువును తలపిస్తూ ఉన్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరియు వర్షాలు ఇంకా పెరిగితే తమ ఇల్లు కూలిపోయేలా ఉన్నాయని. కావున స్థానిక అధికారులు ప్రజా ప్రతినిధులు స్పందించి మురుగునీరు చెరువులోకి వెళ్లేలా చర్యలు తీసుకొని తమ ఇల్లు కూలిపోకుండా చేసి ప్రాణాలు కాపాడాలని స్థానికులు కోరుతున్నారు.

# నేటి నుంచి గంగమ్మ తల్లి కొలుపు మహోత్సవాలు!



**పొదలకూరు, ఆగష్టు 8 (వార్తాప్రభ) :** పట్టణంలోని శివాలయం వీధిలో కొలువైయున్న గంగమ్మ తల్లి కొలుపు మహోత్సవాలు నేటి నుంచి (శుక్రవారం) 11వ తేదీ వరకు అంగరంగ వైభవంగా జరుగుతాయని ఆలయ కమిటీ నిర్వహకులు యాదవ సోదరులు ఒక ప్రకటనలో తెలిపారు. 09 తేది శుక్రవారం ఉదయం 7:30 గంటలకు కుంకుమ పూజ పుణ్యాహవచనం అభిషేకం సహస్ర నామార్చన మధ్యాహ్నం 2 గంటలకు లకు ఆచారం తెలియజేయుట సాయంత్రం 3 గంటలకు అమ్మవారి పూజా కార్యక్రమాలు ఉంటాయన్నారు. 10 తేది శనివారం ఉదయం 8 గంటలకు అమ్మవారి పూజా కార్యక్రమం ఉదయం 11 గంటలకు పోతురాజు ముగ్గుకి దిష్టి తీర్పు, రాత్రి 7 లకు అమ్మవారి గ్రామోత్సవం అత్యంత వైభవోపేతంగా జరుగుతుందన్నారు.11వ తేది ఉదయం 7 గంటలకు అమ్మవారి పూజా కార్యక్ర మాలు, ఉదయం 11 గంటలకు అమ్మవారికి ముగ్గు దిష్టి తీర్పు, మధ్యాహ్నం 2 గంటలకు బోనాల ఊరేగింపు, మధ్యాహ్నం 2:30 గంటలకు గ్రామ పొంగళ్ళు నిర్వహిస్తారన్నారు. కావున భక్తులందరు ఈ మూడు రోజులు అత్యంత వైభవంగా జరుగు గంగమ్మతల్లి కొలుపు మహోరీత్సవంలో భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించి, తీర్థ ప్రసాదములు స్వీకరించ వలసిందిగా కోరారు.

# ప్రమాదకరంగా మలుపు



**జగ్గయ్యపేట ఆగష్టు 8 (వార్తాప్రభ) :** మండలంలోని జగ్గయ్యపేట పట్టణం నుండి ముత్యాల వెళ్లే రోడ్డులో కోటి లింగ హర హర క్షేత్రం సమీపంలో రోడ్డు మలుపు ప్రమాదకరంగా ఉంది. ఈ మలుపు వద్ద గడచిన నెల రోజులలో మూడు ప్రమాదాలు జరిగాయి. మలుపు ప్రమాదకరంగా ఉండటం చేత వేగంగా వచ్చే వాహనాలు అదుపుతప్పి పడిపోతున్నాయని. ఆర్ అండ్ బి అధికారులు స్పందించి ఈ ప్రాంతంలో స్పీడ్ బ్రేకర్లు గాని, వేగ నియంత్రకాలు గాని ఏర్పాటు చేయాలని అలాగే సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని వాహనదారులు కోరుతున్నారు.

# ఎన్టీఆర్ జిల్లాలో 892 అంగన్‌వాడీ కేంద్రాలకు సొంత భవనాలు నిర్మించాలి

- కేంద్ర మహిళా, శిశు అభివృద్ధి శాఖ మంత్రి కి ఎంపి కేశినేని శివనాథ్ వినతి పత్రం



**విజయవాడ,ఆగష్టు 8 (వార్తాప్రభ) :** పార్లమెంట్ నియోజకవర్గంలో 1457 అంగన్ వాడీ కేంద్రాలు వుండగా వాటిలో 892 అంగన్ వాడీ కేంద్రాలకు సొంత భవనాలు లేవని అందుకు అనుమతి ఇవ్వాలని కోరుతూ కేంద్ర మహిళా, శిశు అభివృద్ధి శాఖ మంత్రి అన్నపూర్ణ దేవి కి విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ విజ్ఞప్తి చేశారు. పార్లమెంట్ లోని కేంద్ర మహిళా, శిశు అభివృద్ధి శాఖ మంత్రి అన్నపూర్ణ దేవి ని గురువారం ఆమె ఛాంబర్ లో కలిసి ఎన్.టి. ఆర్ జిల్లాలో అంగన్వాడీ కేంద్రాలకు సంబంధించి చేయాల్సిన అభివృద్ధి పనుల అనుమతి కోరుతూ విజ్ఞాపన పత్రాన్ని అందజేశారు. జిల్లా లో సొంత భవనాలు వుండి ప్రహరీ గోడలు లేని 357 అంగన్వాడీ కేంద్రాలకు ప్రహరీ గోడల నిర్మాణం, అదనంగా మరో 60 అంగన్వాడీ కేంద్రాల ఏర్పాటు, సొంత భవనాలు లేని 892 అంగన్వాడీ కేంద్రాలకు సొంత భవనాల ఏర్పాటుకు అనుమతి ఇవ్వాల్సిందిగా అభ్యర్థించటం జరిగింది. అలాగే విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గంలో మొత్తం అంగన్వాడీ కేంద్రాల 1457 వుండగా, వీటిలో స్వంత భవనాలు కేవలం 583 అంగన్వాడీ కేంద్రాలకు మాత్రమే వున్నట్లు తెలియపర్చారు.. ఇందులో 226 కేంద్రాలకు మాత్రమే కాంపౌండ్ వాల్ వున్నట్లు వివరించారు. ఎం.పి కేశినేని శివనాథ్ చేసిన అభ్యర్థులపై కేంద్రమంత్రి అన్నపూర్ణ దేవి సానుకూలంగా స్పందించారు.

# నేటి నుంచి రిఫ్రెషర్ శిక్షణతరగతులు

**జి.కొండూరు,ఆగష్టు 8 (వార్తాప్రభ) :** రాష్ట్రీయ గ్రామ స్వరాజ్య అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఆగస్టు 9 నుంచి 11వ తేదీ వరకు జి. కొండూరు మండలంలోని 22 గ్రామ పంచాయితీ సర్పంచ్ లు,గ్రామ పంచాయితీ కార్యదర్శి గ్రేడ్ -1, గ్రేడ్ -5 కార్యదర్శుల కు రిఫ్రెషర్ శిక్షణ (పారిశుధ్యము,సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్, జిపిడిపి స్ట్రూటీని మరియు స్ట్రీట్ లైటింగ్ అంశాలపై) తరగతులు స్థానిక మండల పరిషత్ కమ్యూనిటీ హాల్ లో నిర్వహించడం జరుతుగుందని ఎంపిడివొ ఏ.శ్రీనివాసరావు గురువారం ప్రకటనలో తెలిపారు.మూడు రోజుల పాటు నిర్వహించే శిక్షణా తరగతులు ప్రతిరోజు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు జరుగుతా యని,సదరు తప్పక హాజరుకావలసిన దిగా ఎంపిడివొ తెలియజేశారు.ఈ శిక్షణా తరగతులకు కోర్సు డైరెక్టర్ గా ఎంపిడివొ ఏ.శ్రీనివాసరావు, అసిస్టెంట్ కోర్స్ డైరెక్టర్ గా మండల ఈఓపిఆర్ అండ్ ఆర్ డి టి.భారతి, విస్తరణాధికా రి వ్యవహరిస్తారు.ఎం.ఓ.టి లు గా టి.భారతి,కవులూరు గ్రామ పంచాయతీ కార్యదర్శి గ్రేడ్-1 ఐ.రామచంద్రరావు, రిసోర్స్ పర్సన్స్ గా వ్యవహరించనున్న ట్లు తెలిపారు.మండల స్థాయిలో వివిధ శాఖల అధికారులు శిక్షణ ఇస్తారన్నారు.

# గతంలో అప్రజాస్వామిక పాలన సాగింది..

- ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ఆద్వర్యంలోనియోజకవర్గ అభివృద్ధికి అఖిలపక్ష సమావేశం నిర్వహణ.



**అవనిగడ్డ,ఆగష్టు 8 (వార్తాప్రభ) :** వైసీపీ పాలనలో అప్రకటిత ఎమర్జెన్సీతో అప్రజాస్వామిక పరిపాలన సాగిందని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. గురువారం అవనిగడ్డ గాంధీ క్షేత్రంలో ఎమ్మెల్యే ఆధ్వర్యంలో అఖిలపక్ష సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ అసమర్థ, అవినీతి విధానాలను తమతో పాటు వామపక్షాలు విస్తృత ప్రచారం చేసి ప్రజలను చైతన్యపరిచారన్నారు. ప్రజల పక్షాన గత ప్రభుత్వ దోపిడీపై పోరాడిన తమకు ప్రజలు సంపూర్ణ విజయాన్ని అందించారన్నారు. తాను తొలిసారి ఎమ్మెల్యే అయినప్పుడు కూడా అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయటం ద్వారా దివిసీమలో శాంతియుత వాతావరణం నెలకొల్పే అవకాశం వచ్చిందన్నారు. అఖిల పక్ష పార్టీలతో కలిసి చేసిన కృష్ణాడెల్టా ఉద్యమం పులిచింతల ప్రాజెక్టు సాధనకు, కృష్ణా డెల్టా ఆధునీకరణకు, పోలవరం ప్రాజెక్టు అంకురార్పణకు మార్గం సుగమం చేసిందన్నారు. తాము డెల్టా ఉద్యమంలో పది వేల మందితో ప్రకాశం బ్యారేజీపై ఉద్యమం చేస్తే అప్పటి పాలకులు ఒక్క కేసు లేదన్నారు. కానీ గత ప్రభుత్వంలో దివిసీమలో సాగునీరు అందని నాలుగు వేల ఎకరాల గురించి తహసీల్దారుకు అర్జీ ఇవ్వటానికి వెళ్తామంటే హౌస్ అరెస్ట్ చేసి, నియోజకవర్గంలో ప్రత్యేక పోలీసులతో కవాతులు చేయించారన్నారు. వైసీపీ హయాంలో ఇసుక, బుసక, మట్టి అక్రమాలకు అంతు లేదన్నారు. ట్రిబ్యునల్ ఆదేశాలతో విచారణ చేసేందుకు వచ్చిన అధికారులు అక్రమాలు జరిగే రేవుకు వెళ్లకుండా, తవ్వకాలు జరగని రేవుకు వెళ్లి నివేదికలు ఇవ్వటం అధికారుల తీరుకు నిదర్శనం అన్నారు. లే ఔట్ల మెరక పేరుతో ఇష్టారాజ్యంగా మట్టి తవ్వేసిన వైసీపీ పాలకులు ఇంకా సగం లే ఔట్లు మెరక చేయలేదన్నారు. వైసీపీ పాలనలో రాష్ట్రంలో వ్యవస్థలు దిగజారిపోయాయన్నారు. నాటి ప్రభుత్వంలో ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు వ్యవహరించిన తీరు సక్రమంగా లేదన్నారు. జల జీవన్ మిషన్ పనులకు వైసీపీ ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వ వాటా ఇవ్వకపోవటంతో పనులు సక్రమంగా జరగలేదన్నారు. దీంతో ఉన్న కుళాయిలకు కూడా నీరు అందట్లేదన్నారు. నాడు - నేడు పేరుతో పాఠశాలల అభివృద్ధి అని దోపిడీ చేశారన్నారు. నూతన ప్రభుత్వంలో అన్ని వ్యవస్థలను పట్టాలు ఎక్కించాల్సిన అవసరం ఉందన్నారు. నియోజకవర్గంలో అవినీతి, అక్రమాల నియంత్రణకు, ప్రభుత్వం నుంచి వచ్చే నిధులు పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసేందుకు అఖిలపక్ష నాయకులు సంపూర్ణ సహకారం అందించాలని ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గంలో బీటీ రోడ్లు, గ్రామీణ రోడ్లు, అంతర్గత రహదారుల అభివృద్ధికి, ఔట్ ఫాల్ స్లూయిజుల అభివృద్ధికి రూపొందించిన అంచనాలు వివరించారు. అందరం కలిసి ఉన్నాము.. మీ సమస్యలు పరిష్కరిస్తామని, మీకు న్యాయం చేస్తామని ప్రజలకు భరోసా ఇస్తునట్లు తెలిపారు. ఐదేళ్లుగా అభివృద్ధి కుంటుపడిందన్నారు. వందల కోట్లు నిధులు తెస్తే మినహా రహదారుల అభివృద్ధి అసాధ్యంగా పరిస్థితి ఉందన్నారు. ఇరిగేషన్ రంగం కుదేలైందన్నారు. ఏ రంగం చూసినా పురోగతి లేదన్నారు. జగనన్న కాలనీల్లో తవ్వేకొద్దీ అక్రమాలు వెలుగు చూస్తున్నాయన్నారు. గత ప్రభుత్వ అక్రమాలు పునరావృతం కాకుండా సక్రమమైన చట్టబద్ధమైన పరిపాలన సాగేలా, రూల్ ఆఫ్ లా అమలయ్యేలా వ్యవహరించాలని అధికార యంత్రాంగానికి ఈ అఖిలపక్ష సమావేశం ద్వారా స్పష్టమైన సంకేతాలు ఇస్తున్నట్లు ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ తెలిపారు. సమావేశంలో నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్, జనసేన జిల్లా అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాల్ రావు లతో పాటు వివిధ రాజకీయ పార్టీల, ప్రజాసంఘాల నేతలు పాల్గొన్నారు.

**పాటూరు రామయ్యకు బుద్ధప్రసాద్ సన్మానం..** నీతి నిజాయితీ కలిగిన పాటూరు రామయ్య స్ఫూర్తిప్రదాత అని ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ అన్నారు. ఈ సందర్భంగా నిడుమోలు నియోజకవర్గం నుంచి నాలుగుసార్లు గెలుపు సాధించిన మాజీ ఎమ్మెల్యే, సీనియర్ రాజకీయవేత్త పాటూరు రామయ్యను ఎమ్మెల్యే బుద్ధప్రసాద్, నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్, అఖిల పక్ష నాయకులు ఘనంగా సత్కరించారు.

# పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని పలు సమస్యలను పరిష్కరించండి

- విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్, కమిషనర్ ధ్యానచంద్ర కి తెదేపా నాయకులు ఎమ్ ఎస్ బేగ్ విజ్ఞప్తి



**విజయవాడ పశ్చిమ,ఆగష్టు 8 (వార్తాప్రభ) :** విజయవాడ మున్సిపల్ కమిషనర్ ను రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎమ్ ఎస్ బేగ్ గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. పశ్చిమ నియోజకవర్గం సమస్యలపై వినతిపత్రం అందజేసిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎమ్ కే బేగ్ పలు అంశాలపై ఆయనతో చర్చించారు. పశ్చిమ నియోజకవర్గంలోని ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరారు.దళిత పేదప్రజలు నివసించే 45 డివిజన్ జోజీ నగర్ నందు రహదారి లేదని, రహదారిని ఏర్పాటుచేయాలని కోరారు.35వ డివిజన్ నందు ఉన్న ఆర్ సి ఎమ్ చర్చ్ కు సంబంధించి ఆస్తి పన్ను మరియు నీటి పన్నులకు మినహాయింపనివ్వాలని కోరారు.వాల్మీకి బోయా సేవా సంఘం కోసం 100 చదరపు గజాల స్థలం కేటాయించాలని కోరారు. ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో ఏ పి సి ఓ ఎస్ ద్వారా వివిధ విభాగాల్లో ఖాళీగా ఉన్న 175 పోస్టుల భర్తీ చేయాలని కోరారు. గతేడాది డిసెంబర్ 19 -2023 వార్తాపత్రికల నందు అర్హులైన అభ్యర్థుల నుండి వి ఎమ్ సి దరఖాస్తులను కోరినప్పుడు, కొంతమందిని ఎంపిన చేసిన అభ్యర్థులలో అవకతవకలు జరిగాయని, దాని కొరకు మరల నోటిఫికేషన్ విడుదల చేసి అర్హులైన వారిని ఎంపిక చేయాలని కోరారు.పై సమస్యలపై స్పందించిన కమిషనర్ త్వరతగిన పరిష్కారానికై కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు శివ శర్మ, దేవరకొండ చక్రవర్తి, కొమ్మూరు బసవరాజు, తారీక్ అజీజ్, తుడుము అనిల్ తదితరులు పాల్గొన్నారు...